


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 06-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 126 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# సంక్షేమానికే పెద్దపీట

- ఆంధ్రప్రదేశ్ బడ్జెట్.. కేటాయింపులివే!
- 11వ సారి బడ్జెట్ పెట్టిన యనమల
- విభజనతో అన్యాయం జరిగినా సంక్షేమాన్ని విస్మరించం
- కేటాయింపులే కాదు.. అభివృద్ధిలోనూ ఫస్టే..
- ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు 2019-20 సంవత్సరానికి సంబంధించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 11వసారి యనమల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం గమనార్హం. చారిత్రాత్మకమైన రాజధాని నగరం మన అమరావతి అని ఈ సందర్భంగా కొనియాడారు. 11వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. నాలుగున్నరేళ్ల ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నామన్నారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్ర విభజన జరిగిందని విమర్శించారు. దాని వల్ల రాజధాని నగరాన్ని తరువాయి 2లో..





### ఆంధ్రప్రదేశ్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2019-20

ఈ బడ్జెట్‌లో రైతులకు మరో వినూత్న పథకం రైతు సంక్షేమం కోసం

- అన్నదాత సుఖీభవ పథకం. ఈ పథకానికి రూ.5 వేల కోట్లు
- ఆహార శుద్ధి పరిశ్రమలకు రూ.300 కోట్లు.
- మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ రూ.1000 కోట్లు
- పశుగ్రాసం అభివృద్ధికి రూ.200 కోట్లు.
- పశువులపై బీమా కోసం రూ.200 కోట్లు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహానికి రూ.400 కోట్లు
- డ్రైవర్స్ సాధికార సంస్థకు రూ.150 కోట్లు
- ఇళ్ల స్థలాల సేకరణ కోసం రూ.500 కోట్లు
- క్షత్రియుల సంక్షేమం కోసం రూ.50 కోట్లు
- వెనుకబడిన వర్గాల కార్పొరేషన్లకు రూ.3వేల కోట్లు
- బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు
- వ్యవసాయ మార్కెటింగ్, కో-ఆపరేటివ్‌కు రూ.12,732.97 కోట్లు
- పాడి పశు సంవర్ధక, మత్స్యశాఖకు రూ.2,030.87 కోట్లు
- అటవీ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక రంగాలకు రూ.491.93 కోట్లు
- వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రూ.8,242.64 కోట్లు
- ఉన్నత విద్యాశాఖకు రూ.3,171.63 కోట్లు
- సెకండరీ విద్యాశాఖకు రూ.3,171.63 కోట్లు
- విద్యుత్, మౌలిక వనరులకు రూ.5,473.83 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.3,763.42 కోట్లు
- ఆర్థిక శాఖకు రూ.51,841.69 కోట్లు
- సాధారణ పరిపాలన రూ.1,177.56 కోట్లు
- వైద్యం, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం రూ.10,032.15 కోట్లు
- హోంశాఖకు రూ.6,397.94 కోట్లు
- గృహ నిర్మాణానికి రూ.4,079.10 కోట్లు

తరువాయి 2లో..

## వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ మా ఘనతే



అమరావతి: ఎరువులు, విత్తనాలు దొరక్క 2004 నుంచి 2014 వరకు రాష్ట్రంలో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దీంతో దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టపోయారని చెప్పారు. విద్యుత్ సరఫరాను దృష్టిలో పెట్టుకుని రాత్రిపూట పొలాలకు వెళ్లిన రైతులు చనిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని చంద్రబాబు వివరించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలపై తరువాయి 2లో..

## ఏపీ, తెలంగాణలకు ఎన్టీపీసీ పవర్ కట్ ?

బకాయిలు చెల్లించకపోవటమే కారణం

ఫిబ్రవరి 9ని తుదిగడువు




దిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక్ రాష్ట్రాలు గడువులోపు బకాయిలు చెల్లించకపోతే విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఎన్టీపీసీ హెచ్చరించింది. ఫిబ్రవరి 9ని తుదిగడువుగా నోటీసుల్లో పేర్కొంది. ఈ తరువాయి 2లో..

## మెరిట్ ప్రకారమే పదోన్నతులు

- మాది ఖాకీ కులం
- ఏపీ డీజీపీ ఆర్పీ ఠాకూర్



తిరుపతి: వైకాపా అధినేత జగన్ చేసిన ఆరోపణలపై ఏపీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ స్పందించారు. జగన్ ఆరోపణలను మీడియాలో చూశానని చెప్పారు. పోలీసులకు కులం ఉండదని.. తమది ఖాకీ కులమని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశం మేరకు మెరిట్ ప్రకారం పదోన్నతులు ఇచ్చారని వివరించారు. ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం అడిగితే తాను సమాధానం చెబుతానని స్పష్టం చేశారు. తాను నిజాయతీగా పనిచేస్తున్నానని.. అవినీతి నిరోధక శాఖ డీజీగా తన పనితీరు ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. తన తరువాయి 2లో..

## అన్నా హజారే ఆరోగ్యం విషమం...



- ఏడవ రోజుకు చేరిన ఆమరణ దీక్ష
- తగ్గిన బరువు.. షుగర్ లెవెల్

రాలేగావ్ సిద్ధి: కేంద్రంలో లోక్‌పాల్, రాష్ట్రాల్లో లోకాయుక్త ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై తరువాయి 2లో..

## ఘనంగా శ్రీనివాస్ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



వార్త 7వ పేజీలో..




## రైతులను మోసగించేందుకే ఇది మోసపూరిత బడ్జెట్!



విజయవాడ : టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జవాబుదారీతనం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి విమర్శించారు. మంగళవారం విజయవాడలో విలేరులతో మాట్లాడుతూ.. రైతులను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. రైతు సుఖీభవ పేరుతో కేటాయించిన రూ. 5 వేల కోట్లను ఎలా ఖర్చు చేస్తారో అన్న విషయంపై స్పష్టత లేదని తరువాయి 2లో..



# చంద్రన్నకు మహిళలు అండగా నిలవాలి



విజయనగరం : మహిళాభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని, చంద్రన్నకు మహిళలు అండగా నిలవాలని మాన్సాస్ డైరెక్టర్, అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు అన్నారు. మంగళవారం స్థానిక 15, 16 వార్డుల్లో పెంచిన ఫించన్లు, పసుపు, కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల్లో దేశానికే తలా మనికంగా నిలిచిందని కితాబి చ్చారు. ప్రతీ మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాం క్షిస్తూ తీసుకున్న సాహసో పేతమైన నిర్ణయం సర్వత్రా ప్రశం సలు అందుకుంటుందని, పసుపు, కుంకుమ కార్య క్రమానికి వస్తున్న ఆదరణే ఇందుకు ఉదా హరణ అన్నారు. అలాగే 200 రూపాయలు ఉన్న ఫించన్‌ను మొదట వెయ్యి రూపా యలకు పెంచిన ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు మళ్లీ దానిని రెట్టింపు చేస్తూ నిర్ణయం తీసుకుని వృద్ధులకు పెద్ద కొడుకుగా కీర్తించబడుతున్నా రన్నారు. చంద్ర బాబునాయుడు నాయకత్వానికి ప్రజ లంతా మద్దతు పలకాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి మాట్లాడుతూ తెలుగు దేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించక పోయినా సీఎం చంద్రబాబు అహర్నిషలు కృషిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకువెళుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ టిడిపికి పట్టం కట్టి, చంద్రబాబును ముఖ్య మంత్రిని చేయడం ఖాయమన్నారు. 12 రకాల ఫించన్లు రెట్టింపు చేయడం, డ్వాక్రా మహిళలకు 10వేల చొప్పున చెక్కుల పంపిణీ దేశంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్య మయ్యిందన్నారు. రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా కావడం ప్రజల అదృష్టమన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లో ఆనందం కలిగిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఈరోజు తెలుగు ప్రజలు ఆనందంగా పండగ చేసుకుంటున్నారన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు మాట్లాడుతూ పసుపు, కుంకుమ క్రింద ఇస్తున్న డబ్బులు రుణంగా అందజేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్న ముఖ్య మంత్రిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నా రన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబును మరోసారి ఆదరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, 16వ వార్డు కౌన్సిలర్ రౌతు పద్మ, పార్టీ నాయకులు కర్రోతు నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, మన్యాల కృష్ణ, రౌతు నర్సింహమూర్తి, ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, మద్దాల ముత్యాలరావు పాల్గొన్నారు.

## 7వ తేదీ నుండి ప్రజాసాధికారత సర్వే టోకెన్ల జారీ

### మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్



విజయనగరం : ప్రజా సాధి కారత సర్వేకు సంబంధించి ఈనెల 7వ తేదీ నుండి పాత పుర పాలక కార్యాలయం వద్ద టోకెన్లు జారీచేస్తామని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత పురపాలక కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి, ఒకరోజుకు 100 టోకెన్లు చొప్పున వారం రోజులకు సంబంధించిన టోకెన్లు జారీ చేస్తామని చెప్పారు. టోకెన్లవారీగా సర్వే చేయడం జరుగుతుందన్నారు. టోకెన్ల జారీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి ప్రత్యేక రిజిష్టర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాసాధికారత సర్వే నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఎన్నికల కోడ్‌తో సాధి కారత సర్వేకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ప్రజలం దరూ సహకరించాలన్నారు. ప్రజా సాదికారత సర్వే సర్వర్‌తో లింక్ అయి ఉంటుందని, సర్వర్ స్లో అయినప్పుడు సర్వే నెమ్మదిగా జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఆందోళన చెంద కుండా రోజుకు 100 మంది చొప్పున సర్వే చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పథకాల పనితీరును పరిశీలించిన కేంద్ర బృందం



సబ్బవరం : మండలంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారి ఎం.కె.జగదీశ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యక్రమంలో మంగళ వారం జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులతో వారు నేరుగా మాట్లాడి నివేదికలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ, మంచి నీటి సరఫరాశాఖ, స్వచ్ఛ భారత్, గ్రామాల రోడ్లు, మురికినీరు సంబంధిత శాఖలు, పశు సంవర్ధకశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, అంగ న్వాడీ మరియు మండల ప్రాదేశికి సభ్యులు పదవి చేపట్టిన సంవత్సరం తదితర అంశాలపై సమగ్ర ్మైన సమాచారాన్ని అడిగి తెలిసికున్నారు. మండలంలోని శుద్ధి చేసిన మంచినీరు సరఫరా చేస్తున్నారా లేదా అని అడుగగా దానికి సంబం ధించిన పనులు జరుగుతున్నాయని సంబంధిత శాఖ వారు బదులు ఇచ్చారు.

స్థానిక ఎంపీడీవో రమేష్ నాయుడు తన తోటి అధికారులకు వివరిస్తూ వీరు రోజు చేపడుతున్న కార్యక్రమా లను వివరణ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌నాయుడు, మండల పరిషత్ సూపరిం టెండెంట్ బాబూ రావు, జెడ్పీటీసీ గేదెల సత్యనారాయణ, పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుండే ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలి

### కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ఐ రమేష్

కంచరపాలెం : విద్యార్థి దశనుండే ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలని కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు కప్పరాడ కే .కోలని వద్ద నున్న జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉదయం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు కొన్ని సూచనలు చేశారు.

ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని గుర్తు చేశారు . అదేవిదంగా ఫాన్ మాట్లడుతూ వాహనం నడపరాదని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపి తమ తనిఖీల్లో పట్టుబడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు .

ద్విచక్ర వాహనాలు నడిపే వారు విధిగా హెల్మెట్ ధరించాలని, కార్లు ఇతర భారీ వాహనాలు నడిపే వారు తప్పక సిట్ బెల్ట్ పెట్టుకోవాలని వివరించారు . రహదారిపై రాకపోకలు సాగిస్తున్న పాదచారులు, వాహన దారులు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ట్రాఫిక్ పోలీస్ లకు సహకరించాలని ఈసందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి



అరకులోయ : మన్యంలో గల 2017 బ్యాచ్ మరియు 2015 బ్యాచ్ కి సంబందించిన వైద్యా ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఎ.ఎన్.ఎమ్,హెల్త్ అసిస్టెంట్స్, ఫార్మ్ సిస్టు,స్టాఫ్ నర్స్ లు సుమారు 200 వందల మంది కాంట్రాక్ట్ సిబ్బందిని వైద్యా శాఖ వారు తొలగించి ఉన్నారు వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజయవాడలో వైద్యా ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి డైరక్టర్ ఆఫ్ హెల్త్ అధికారికి ఎమ్.ఎల్.సి బాలసుబ్రమణ్యం ఆరోగ్య సిబ్బంది బాలయ్యదొర పంపురి శంకర్ తదితర ఉద్యోగులు విజయవాలో మంగళవారం వినతి పత్రం ఇచారు.

## శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు

విజయనగరం : ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో గల అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వేంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు గావించారు. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని వేదమంత్రాల నడుమ అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు, రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో శ్రీనివాసునికి అభిషేకము, అర్చన తదితర పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## 7, 8 తేదీల్లో అడవిరాజులబాబు పండుగ

గొలుగొండ : అరిలోవ అటవీ ప్రాంతంలో ఎర్రవరం వద్ద గల రాజులబాబు ఆలయంలో ఈ నెల 7, 8 తేదీల్లో పండుగ జరగనుంది. ఇందుకు సంబంధించి చీడిగుమ్మల, ఎర్రవరం గ్రామాల్లో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. చుట్టుపక్కల మండలాల్లో కూడా ఎంతో పేరు ఉన్న ఈ పండుగకు వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. వచ్చే గురువారం ఎర్రవరం గ్రామంలో భారీ ఎత్తున తీర్థం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే శుక్రవారం ఉదయం చీడిగుమ్మల గ్రామం నుండి భక్తులు భారీ ఊరేగింపుతో ఎర్రవరం వద్ద గల రాజులబాబు గుడికి చేరుకొని మొక్కులు తీర్చుకుంటారు. అనంతరం అదే రోజు రాత్రి చీడిగుమ్మల గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు ఉత్సవ కమిటీ సభ్యులు చేపడుతున్నారు.

## సిసిడిపిలో శతశాతం రాయితీపై 29 యూనిట్లు

కొయ్యూరు : మండలంలో పది పంచాయతీల పరిధిలో 29 మంది లబ్ధిదారులకు సిసిడిపి పథకంలో శతశాతం రాయితీపై 29 యూనిట్లు మంజూరైనట్లు ఎంపిడిఒ రహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇందులో భాగంగా మూలపేట పంచాయతీలో 12, బూదరాళ్ల, గదబపాలెం, రేవళ్లు, మాకవరం, వెలగలపాలెం ఒక్కొక్క యూనిట్ డౌనూరు, నల్లగొండ పంచాయతీల్లో రెండేసి వంతున కొమ్మిక, అంతాడ పంచాయతీలకు మూడు యూనిట్లు వంతున మంజూరైనట్లుగా వివరించారు. వీటిలో 19 గొర్రెల యూనిట్లు, నాలుగు గేదెలు, మూడు కిరాణా, పేపర్‌ప్లేట్, ఆటో, మినీ ఫ్లోర్‌మిల్లు ఒక్కొక్కటి వంతున మంజూరయ్యాయని చెప్పారు.

## డ్వాక్రా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ



భీమునిపట్నంః భీమిలి డివిజన్ 21వ వార్డు ఎగువపేటకు చెందిన 18 డ్వాక్రా సంఘాల సబ్యులకు ఒక్కొక్కరికి 10,000/-లు చొప్పున 20 లక్షల రూపాయలు భీమునిపట్నం తెలుగుదేశం పార్టీ డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు చేతులమీదుగా సంఘ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ 17 వేల కోట్ల రూపాయలు లోటు బడ్జెట్ లో కూడా ఒక పక్క రాష్ట్ర అభివృద్ధి మరొక పక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అవతరించిందని, ఇటువంటి పథకాలు పెట్టడం ద్వారా మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అంతేకాకుండా పదిరెట్లు పెంచిన పింఛన్లు, రాష్ట్రంలో ఉన్న 96 లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి 10,000/-లు చొప్పున నగదు మరియు స్మార్ట్ ఫోన్ ఆడపడుచులకు పసుపు - కుంకుమ లు కింద ఇస్తున్నట్లు మన ముఖ్యమంత్రి ప్రకటించడంతో ఆడపడుచుల ఆనందానికి అవధుల్లేకుండా పోయిందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోవాలని ఇంకా ఎవరయినా పెట్టక పోతే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ సి.ఓ.రమణ, 21వ వార్డు రిసోర్స్ పర్సన్ మట్టా. దేవి, 18వ వార్డు రిసోర్స్ పర్సన్ మేరుగు వెంకట లక్ష్మి, 22వ వార్డు రిసోర్స్ పర్సన్ గుర్రాల తులసితో పాటు డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సంక్షేమానికి పెద్దపీట

కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాయ-వ్యయాలు, ఆస్తులు, అప్పులు సరిగా పంపిణీ చేయలేదన్నారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు యనమల తెలిపారు. 2019-20 బడ్జెట్ అంచనా రూ.2,26,117.53కోట్లు కాగా, గతేడాది కన్నా ఇది 18.38శాతం పెరుగుదల. రెవెన్యూ వ్యయం రూ.1,80,369.33కోట్లు(20.03శాతం పెంపు కాగా, మూలధన వ్యయం రూ.29,596.33కోట్లు, రెవెన్యూ మిగులు రూ.2099.47కోట్లుగా అంచనా వేయగా, ఆర్థికలోటు 32,390.68కోట్లుగా అంచనా వేశారు.

## ఆంధ్రప్రదేశ్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2019-20

*జల వనరుల శాఖకు రూ.16,852.27కోట్లు , పరిశ్రమలు, వాణిజ్యం రూ.4,114.92 కోట్లు*
*ఐటీ, కమ్యూనికేషన్స్‌కు రూ.1006.81 కోట్లు , కార్మిక ఉపాధి కల్పనకు రూ.1,225.75కోట్లు*
*న్యాయశాఖకు రూ.918.కోట్లు, శాసనసభ వ్యవహారాల శాఖకు రూ.149.90 కోట్లు*
*పురపాలక పట్టణాభివృద్ధికి శాఖకు రూ.7,979.34కోట్లు*
*మైనార్టీ సంక్షేమానికి రూ.1,308.73కోట్లు , ప్రభుత్వ రంగ సంస్థలకు రూ.2.56కోట్లు*
*ప్రణాళిక విభాగానికి రూ.1,403.17కోట్లు*
*పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.35,182.61కోట్లు*
*రెవెన్యూ శాఖకు రూ.5,546.94కోట్లు , ఆర్టీజీఎస్‌కు రూ.172.12కోట్లు*
*దివ్యాంగుల సంక్షేమానికి రూ.70కోట్లు , కాపుల సంక్షేమానికి రూ.1000కోట్లు*
*సౌకర్యాలకు ఎస్సీ కాంపోనెంట్ నుంచి రూ.600.56కోట్లు*
*308 కాపు భవనాల నిర్మాణానికి రూ.123కోట్లు , వైశ్యుల సంక్షేమానికి రూ.50కోట్లు*
*రోడ్లు, భవనాలు, రవాణాశాఖకు రూ.5,382.83కోట్లు*
*మహిళ, శిశు, దివ్యాంగులు, వృద్ధులకు రూ.3,408.66కోట్లు*
*సర్వీసులు, క్రీడలకు రూ.1,982.74కోట్లు , మైనార్టీలకు దుల్హన్ పథకం కింద రూ.100 కోట్లు*
*చంద్రన్న పెళ్లికానుక కింద ఎస్సీలకు రూ.128కోట్లు*
*8,10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి రూ.156కోట్లు*
*చేనేతలకు రూ.225కోట్లు , అన్న క్యాంటీన్లకు రూ.300కోట్లు*
*డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల కింద రూ.1,100 కోట్లు*
*ముఖ్యమంత్రి యువనేస్తం రూ.1200కోట్లు ,వృద్ధాప్య, వితంతు పింఛన్ల కోసం రూ.10,401కోట్లు , ఎన్టీఆర్ విదేశీ విద్య పథకానికి రూ.100కోట్లు*
*పింఛన్ల కింద విభిన్న ప్రతిభావంతులకు రూ.2,133కోట్లు*
*ఉపాధి హామీ పథకానికి రూ.1000కోట్లు , రాజధానిలో భూసమీకరణకు రూ.226కోట్లు*
*రాష్ట్రంలో రైల్వేలైన్ల నిర్మాణానికి రూ.150కోట్లు*

## వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ మా ఘనతే

శాసనసభలో చేపట్టిన లఘుచర్చలో సీఎం మాట్లాడారు. దేశంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టిన ఘనత తెదేపా ప్రభుత్వానిదని చెప్పారు. వ్యవసాయానికి కేటాయింపులే కాకుండా అభివృద్ధి కూడా చేయగలిగామన్నారు. వ్యవసాయంలో రాష్ట్ర వృద్ధి 11 శాతం ఉండగా.. దేశంలో 2.4శాతం ఉందని చెప్పారు. రైతుల ఆదాయం పెరిగేలా చేశామని.. సూక్ష్మసేద్యంలో దేశంలోని తొలి 10 జిల్లాల్లో ఆరు ఏపీలోనే ఉన్నాయన్నారు. కర్నూలులో సీడ్ పార్కును తీసుకొస్తున్నామని, దీని ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుతాయన్నారు.

**అన్నదాతా సుఖీభవ తీసుకొస్తున్నాం..**

వ్యవసాయంలో గణనీయమైన అభివృద్ధి సాధించామని.. త్వరలో అన్నదాతా సుఖీభవ పథకాన్ని కూడా తీసుకొస్తున్నామని సీఎం చెప్పారు. ఉద్యాన రంగంలో తక్కువ ఖర్చుతో ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం సమకూరుతోందన్నారు. ఈ రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని.. దక్షిణాదిలో పండే పండ్లు, కూరగాయల్లో ఎక్కువ శాతం ఏపీ నుంచే ఉంటున్నాయని చంద్రబాబు వివరించారు.

## మెరిట్ ప్రకారమే పదోన్నతులు

కులం ఇక్కడ ఎక్కడా లేదని, నిజాయితీగా పనిచేస్తున్నానని, డీజీగా ఉన్నప్పటి నుంచి అందరికీ తెలుసునని ఏపీ డీజీపీ ఠాకూర్ అన్నారు. మంగళవారం తిరుపతిలో ఆరు రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, చత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా పార్లమెంట్ ఎన్నికల భద్రత విషయంపై చర్చలు జరిపినట్లుగా సమాచారం. మావోయిస్టుల కదలికలు, పోలీస్ సిబ్బంది తరలింపుపై చర్చలు జరిపినట్లు తెలియవచ్చింది. ఈ సందర్భంగా ఏపీ డీజీపీ మాట్లాడుతూ పోలీసులకు కులం లేదని, తమది ఖాకీ కులం అని అన్నారు. డ్యూటీలో చేరిన రోజే కులాన్ని పక్కన పెడుతామని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు నిర్దేశం ప్రకారమే ప్రమోషన్ల విషయంలో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమోషన్లపై జ్యుడీషియల్ స్క్రూటినీ ఉంటుందని, ఈసీ నుంచి రాత పూర్వకంగా వస్తే రిప్లై ఇస్తామని డీజీపీ స్పష్టం చేశారు.

**జగన్ ఆరోపణలు అవాస్తవం.. హోంశాఖ మంత్రి చినరాజప్ప**

ఏపీ డీజీపీపై జగన్ ఆరోపణలు చేయడం సరికాదని.. ఆయన సమర్థంగా పనిచేస్తున్నారని హోంశాఖ మంత్రి చినరాజప్ప అన్నారు. కోర్టు తీర్పు ప్రకారమే కొందరికి పదోన్నతులు ఇచ్చామని చినరాజప్ప వెల్లడించారు. ఒకే సామాజిక వర్గానికి పదోన్నతులు ఇస్తున్నారనేది అవాస్తవమని పేర్కొన్నారు. జగన్‌పై కేసులు మాఫీ చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో బిల్లు పెడతామని.. పదోన్నతులు, పోస్టింగ్ వివరాలపై తమ ప్రభుత్వం చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.

## మెరిట్ ప్రకారమే పదోన్నతులు

విమర్శించారు. రైతులకు రెండు విడతల్లో చెల్లించాల్సిన రుణమాఫీ రూ. 8300 కోట్ల ప్రస్తావనే బడ్జెట్‌లో లేదన్నారు.

మూలనిధికి కేటాయింపులు లేవు..

బీసీ సబ్ ప్లాన్ కోసం రూ. 50 వేల కోట్లు అన్నారు. గడిచిన నాలుగు బడ్జెట్ సంవత్సరాల్లో ఖర్చు చేసింది రూ.16 వేల కోట్లు మాత్రమే . ప్రతీ కులానికి కార్పొరేషన్ అని సీఎం ప్రకటించారు . అయితే ఆయా కార్పోరేషన్ల మూలనిధికి బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. నిరుద్యోగభృతి కోసం గత బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించి రూ. 116 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ సారి భృతి రెట్టింపు చేస్తామంటూ కేవలం రూ.1200 కోట్లే ఎలా కేటాయిస్తారు అని పార్థసారథి ప్రశ్నించారు. ఇది పూర్తిగా మోసపూరిత బడ్జెట్ అని దుయ్యబట్టారు. కాగా మంగళవారం ఉదయం 11:45 గంటలకు ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు శాసనసభలో, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఎన్నికల వేళ సంప్రదాయబద్ధంగా ఓటాన్ అకౌంట్ (మధ్యంతర) బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాల్సిన ప్రభుత్వం.. రాజ్యాంగానికి విరుద్ధంగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను అసెంబ్లీ ముందు ఉంచిందని విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే.

## ఏపీ, తెలంగాణలకు ఎన్టీపీసీ పవర్ కట్ ?

మేరకు విద్యుత్ సరఫరా నియంత్రణ నోటీసులను ఎన్టీపీసీ ఆయా రాష్ట్రాలకు జారీ చేసింది. గత రెండు నెలల పైబడి బకాయిలు చెల్లించకపోవటం వల్లే వీటిని జారీ చేసినట్లు ఎన్టీపీసీ తెలిపింది.

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి రూ.7,859కోట్ల బకాయిలు పెండింగ్‌లు ఉన్నాయని ఎన్టీపీసీ వెల్లడించింది. ఇందులో అగ్ర భాగం రూ. 4,890 కోట్లు బకాయిలు కేవలం ఈ మూడు రాష్ట్రాల నుంచే రావాల్సి ఉందని కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు తెలిపారు. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ తర్వాతి స్థానంలో ఉందన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ పోర్టల్‌లో పేర్కొన్న సమాచారం మేరకు.. ఎన్టీపీసీకే కాకుండా ఇతర విద్యుత్ సరఫరా కంపెనీలకు ఉత్తరప్రదేశ్ రూ. 6,127 కోట్లు బకాయి పడింది. రాజస్థాన్ రూ.2404 కోట్లు, పంజాబ్ రూ.1,041 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది.

## అన్నా హజారే ఆరోగ్యం విషమం...

ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారంతో ఏడవ రోజుకు చేరుకుంది. ఐదు కిలోలు బరువు తగ్గడంతో ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. 'అన్నాజీ ఇంతవరకూ 5.5 కిలోల బరువు కోల్పోయారు. ఆయన ఆరోగ్యం ఆందోళనకరంగా ఉంది. ఈ విషయం ఆయనకు తెలిపాం. షుగర్ లెవల్ తగ్గిపోయింది. సాధ్యమైనంత త్వరగా నిరాహార దీక్ష విరమించాలని కోరాం' అని డాక్టర్ ధనంజయ్ పోతె తెలిపారు. సెలైన్ లేదా ఓఆర్ఎస్ తీసుకోవాలని తాము సూచించినప్పటికీ ఆయన నిరాకరిస్తున్నారని, ఇదేవిధంగా నిరాహార దీక్ష సాగిస్తే మూత్రపిండాలు, మెదడు దెబ్బతినే ప్రమాదం ఎంతైనా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అన్నాజీ డిమాండ్లు నెరవేరకుంటే గ్రామమంతా ఆత్మాహుతి చేసుకుంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయనను దీక్ష విరమించేలా చేయాలని, ఇందుకు తమ గ్రామస్థులంతా సిద్ధమని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరపున రక్షణ శాఖ సహాయ మంత్రి సుభాష్ భమ్రే, రాష్ట్ర ప్రభుత్వం తరపున గిరీష్ మహాజన్‌లు అన్నా హజారేను కలిసి నిరాహార దీక్ష విరమింపజేసే ప్రయత్నాలు చేశారు. అయితే ప్రభుత్వ ప్రతిపాదనల్లో ఎలాంటి బలమైన నిర్ణయాలు లేవని, ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని, తమ దీక్ష కొనసాగుతుందని హజారే తెగేసి చెప్పారు.

## స్విట్జర్లాండ్ అంతర్జాతీయ సదస్సుకు

# డాక్టర్ ఆనందరావుకు ఆహ్వానం

ఆంధ్రవిశ్వ కళాపరిషత్‌: ఆంధ్రా యూనివర్సిటీలోని సోషియాలజీ విభాగం పోస్టుడాక్టరల్ ఫెలో డాక్టర్ ఆనందరావుకు స్విట్జర్లాండ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం అందింది. స్విట్జర్లాండ్‌లోని న్యూచెల్ విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 25 నుంచి 27వ తేదీవరకు అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఆఫ్రికా- ఆసియా ఖండాల మధ్యగల సంబంధాలు భూత,భవిష్యత్ , వర్తమాన కాలాలలో ఏ విధంగా ఉన్నాయి అన్నది ఈ సదస్సు ప్రధానాంశం. ప్రపంచీకరణలో భాగంగా ఆసియా-ఆఫ్రికా ఖండాల్లో నివసిస్తోన్న ప్రవాస భారతీయుల దేశీయ పరిజ్ఞానం, సంస్కృతి, సాంకేతిక శక్తి అభివృద్ధిలో వారి ఆర్థిక-సామాజిక సంబంధాలు ఏవిధంగా దోహదపడుతున్నాయన్నదానిపై డాక్టర్ ఆనంద్ పరిశోధనా పత్రం సమర్పించారు. సదస్సు నిర్వాహకులు దీన్ని ఎంపిక చేసి సదస్సులో పాల్గొనడానికి అవసరమైన ప్రయాణఖర్చులు, వసతి నిమిత్తం స్విట్జర్లాండ్ విశ్వవిద్యాలయం వారు డాక్టర్ ఆనందరావుకు ఫెలోషిప్ కేటాయించారు. ఈ సదస్సుకు మొత్తం 34 పరిశోధనా పత్రాలు వివిధ దేశాలనుంచి ఎంపిక కాగా వాటిలో నాలుగు పత్రాలు భారతదేశంనుంచి ఎంపికయ్యాయి. ఉత్తర భారతదేశంనుంచి



జవహర్‌లాల్‌నెహ్రూ విశ్వవిద్యాలయం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ చైనీస్ స్టడీస్, వెస్ట్‌బెంగాల్ స్టేట్ యూనివర్సిటీలు ఎంపిక కాగా, దక్షిణ భారతదేశంనుంచి ఎయు పరిశోధక విద్యార్థి డాక్టర్ ఆనందరావు ఎంపిక కావడం గమనార్హం. ఈ మేరకు ఎయు ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు, డాక్టర్ వివిఎస్.కృష్ణాలైబ్రరీ గౌరవ లైబ్రేరియన్, రీసెర్చ్ సూపర్‌వైజర్ ప్రొఫెసర్ కె.విశ్వేశ్వరరావు, సోషియాలజీ, సోషల్‌వర్కు విభాగం ఆచార్యులు, పరిశోధకులు డాక్టర్ ఆనదరావును ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా శ్రీ సాయి దుర్గా గణపతి ఆలయ పంచమ వార్షికోత్సవాలు ప్రారంభం

### ఆలయ ప్రాంగణం వద్ద నారాయణ సేవ



విశాఖ సిటీః స్వర్గీయ కారుకొండ అప్పారావు నర్సయమ్మ దంపతులు స్థాపించిన వారి సంస్మరణార్థం పున: నిర్మించిన వెంకటేశ్వర మెట్ట పై వేంచేసియున్న శ్రీ సాయిదుర్గ గణపతి ఆలయం పంచమ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించినాము. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మావిడూరి గణేష్ శాస్త్రి సారథ్యంలో మూల విరాట్‌లకు పంచామృతాభి షేకములు, శ్రీ చక్రార్చన, మండప ఆవాహనము, సమస్త నామము, అర్చనలు, మూలమంత్ర హోమములు, పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పములు ఘనంగా జరిపించారు. పరిసర ప్రాంతవాసులు పంచమ వార్షికోత్సవంలో పాల్గొని ఆలయ మూలవిరాట్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ముగింపు ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం వద్ద నారాయణ సేవ (అన్నదానం) నిర్వహించడమైనది. ఈ నారాయణ సేవను వంకాయల సన్యాసిరాజు, ఎం.వి.రాజశేఖర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కారుకొండ చిన్నారావు (చిన్న), ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పి.రాము, పద్మ, సుజాత, సీతమ్మ, స్థానికులు పాల్గొన్నారు.

## డిసిఐని ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

### బిజెపి ప్రభుత్వ మోసకారి తనాన్ని ఖండించండి

విశాఖపట్నంః డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ)ని వ్యూహాత్మక అమ్మకానికి పెట్టిన లిస్టులో ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నదని సిఐటియు నగర నాయకులు, వి.ఎస్.పద్మనాభరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డిసిఐని అమ్మివేయాలని 2017 సం॥లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా సిఐటియు ఇతర సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహించింది. విశాఖ ప్రజానీకం ముక్తకంఠంతో డిసిఐ ప్రైవేటీకరణని వ్యతిరేకించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం డిసిఐని ప్రైవేటీకరించడం లేదని ప్రకటించాల్సి వచ్చింది. ప్రస్తుతం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఇతర ప్రభుత్వరంగ సంస్థలతో పాటు డిసిఐ కూడా వ్యూహాత్మక అమ్మకాల లిస్టులో ఉన్నట్లు ప్రకటించారు. ఈ విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం మరోసారి కార్మికవర్గాన్ని, ప్రజానీకాన్ని నమ్మించి మోసగించినట్లు మరోసారి తేటతెల్లం అయ్యింది. డిసిఐని ప్రైవేటీకరించాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని అన్నారు.. లేకుంటే మరల అందర్నీ కలుపుకొని మరో ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, సిహెచ్.నరసింగరావు పేర్కొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎస్.ఎఫ్.సి ప్రోత్సాహం

*గీతం వర్క్‌షాప్‌లో ఎస్.ఎఫ్.సి.మేనేజర్ శైలజ*



సాగర్‌నగర్ : ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ఆర్థిక సంస్థ (స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ) అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని ముఖ్యంగా విద్యార్థలకు మార్గదర్శకం చేయడానికి కొత్తగా నిర్ణయం తీసుకున్నామని ఆ సంస్థ విశాఖ మేనేజర్ ఎన్.శైలజ తెలిపారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మరియు మెటమార్ఫసిస్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన భవిష్య ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు అనే వర్క్‌షాప్ లో మంగళవారం అమె పాల్గొని ప్రసంగించారు. యువత స్టార్టప్‌ల వంటి నూతన ఆలోచనలకు కార్యరూపం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా మాట్లాడుతూ యువత ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారడానికి అనుకూలమైన వాతావరణాన్ని విద్యాలయాలో సృష్టించాల్సి ఉందన్నారు. ప్రొసెక్సా టెక్నాలజీస్ సంస్థ సిఇఓ సుధాకర పంతుల మాట్లడతూ కృతిమ మేధ ధిశగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో మానవ వనరులు నైపుణ్యాలకు ఏవిధంగా మెరుగు పెట్టుకోవాలి అనేది ఆలోచన చేయాలన్నారు. వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఐ. బంగారు రాజు మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారాలంటే కుటుంబ నేపధ్యం, విద్యాసంస్థలలో అందుకు తగ్గ ప్రోత్సహక వాతావరణం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆక్సిజన్ వెల్త్ స్టార్టప్ కన్సల్టెంట్ శ్రీమతి సునితారావు, ఆల్కోవ్ పార్టనర్స్ సంస్థ డైరక్టర్ ఎస్.శ్రీనివాస్, వైజాగ్ స్టార్టప్ ప్రతినిధి అలాక్, మెటమార్ఫసిస్ సంస్థ సిఇఓ పవన్ అలెనా తదితరులు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఎమ్‌బిఎ విద్యార్థులను 15 జట్లుగా వేరుచేసి నూతన ఆలోచనలు , స్టార్టప్‌లు ఏర్పాటుపై వాణిజ్య ఆలోచనలకు పోటీలను నిర్వహించారు.

## హాల్ టికెట్లు పంపిణీ

భీమునిపట్నం : దక్షిణ భారత హిందీ ప్రచార సభ, చెన్నై వారు నిర్వహించు హిందీ పరీక్షలకు స్థానిక పండిట్ జవహర్ లాల్ నెహ్రు పాఠశాలలో 36 మంది విద్యార్థులకు ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో హాల్ టికెట్లు ను భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హిందీ భాష చాలా ఉపయోగకరమని ప్రతీ ఒక్కరూ హిందీ నేర్చుకోవాలనీ అయన తెలిపారు ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కె.ఎస్ కృష్ణా రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నెహ్రు పాఠశాల ఉపాధ్యాయులు వి.నాగభూషణరావు, టీడీపీ నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌరీపరమేశ్వరుల ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



అనకాపల్లి : ఈ నెల 9వ తేదీన కశింకోట మండల కేంద్రంలో జరగనున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవానికి సంబంధించిన పోస్టర్ ను మంగళవారం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు జనసేన పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ క ృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉత్తాడ రామరాజు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పెంటకోట రాము, వేగి గోపీ, వేగి రామకోటేశ్వరరావు, వేగి వెంకట్రావు, దాడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టివలస వెల్ఫేర్ సెంటర్‌లో అవగాహన సదస్సు



భీమునిపట్నంః ఈ నెల 4 నుండి 10వ తేదీ వరకు జరగనున్న 30వ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా చిట్టివలస వెల్ఫేర్ సెంటర్‌లో ఆటో డ్రయివర్లతో అవగాహన సదస్సుల జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సంఖ్య రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కంటే విశాఖ జిల్లా ప్రధమ స్థానంలో నిలిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనంతటికీ అతివేగము, మద్యం సేవించి వాహనాలు నడపడమే ముఖ్య కారణమని స్పష్టం చేశారు. ఏ ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం పరిమితికి మించి ప్యాసింజర్ లను ఎక్కించడం. నేరమన్నారు అలాగే హైవేలపై ఆటోలు నడపడం నిషేదమని, దాని వలన వేగంగా ప్రయాణించే భారీ వాహనాల వలన ప్రమాదాలు జరిగితే ప్రాణహాని భారీ స్థాయిలో ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తగరపువలస, పద్మనాభం, ఆనందపురం, భీమిలి ప్రాంతాలకు చెందిన ఆటో మరియు, మేక్సి క్యాబ్ డ్రైవర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీలను భర్తీ చేయాలి

*జిల్లా కలక్టర్ కె.భాస్కరరావు*



విశాఖపట్నం : మహిళా శిశుసంక్షేమ శాఖలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల పోస్టులకు సంబందించి ఆయా కేంద్రాలలో ఖాళీలు ఏర్పడితే నోటిఫికేషన్ ఇచ్చి వెంటనే భర్తీ చేయాల్సిందిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ను జిల్లా కలక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలక్టరు కార్యాలయ సమావేశమంది రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిడి పిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు పదవీ విరమణ పొందుతున్నారో సంబదిత అంగన్వాడీ కేంద్రాలనుండి ప్రతీ నెల 30 వ తేదీన లిస్టును రప్పించుకొని 5వ తేదీ లోపల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఏ కారణం చేతనైనా సంబందిత పోస్టు ఖాళీ అయితే అంగన్వాడీ వర్కరు, హెల్పర్లకు రోస్టర్ ప్రకారం నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి చేయాలని ఏమైనా తేడాలుగాని, అవకతవకలుగాని జరిగినట్లు తన దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. నరేగా పనులకు సంబందించి అంగన్వాడీ భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే ఏడాది నాటికి స్వంత భవనాలలో ఉండాలన్నారు. అంగన్వాడీ భవనాల నిర్మాణా లకు సంబందించి అటవీశాఖ, కోర్టు కేసులకు సంబందించి స్థలాల వివాదాల నివేదికను వారం రోజుల్లోగా అందజేయాలన్నారు. పూర్తి అయిన అంగన్వాడీ భవనాలలో విద్యుత్తు కనెక్షన్, ఎల్ ఇ డి బల్స్, ఫ్యాన్, మరుగుదొడ్డి, త్రాగునీరు తదితర మౌలిక వసతులు తప్పనిసరి అన్నారు. త్రాగునీటిని ఫిల్టర్ చేసి పిల్లలకు ఇవ్వాలన్నారు. న్యూట్రీ గార్డెన్ల స్థల సేకరణపై ఆరా తీశారు. స్థలాలకు సంబందించిన లిస్టును అందజేయాలన్నారు.

అన్ని గ్రామాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల పూర్తి వివరాలను అందజేయడంతో పాటు ఇమ్యునైజేషన్ కచ్చితంగా చేయించా లన్నారు. సిడిపిఒలు, ఎసిడిపిఒలు నెలలో రెండు సార్లు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేయాలన్నారు. డొమస్టిక్ వైయలెన్స్,కిశోరి వికాసం, బాలికల విద్య, పరిశు భ్రత పై అవగాహన కార్యక్రమాలను పెట్టా లన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికా హారం పెట్టడంతో పాటు బొమ్మల పుస్తకాల ద్వారా ప్రాథమిక విద్యను, రైమ్స్'ను నేర్పించి చిన్నారుల్లో మానసిక వికాసాన్ని పెంపొందిం చాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్ 2 డా. సిరి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సునంద, సిడిపిఒలు పాల్గొన్నారు.

# అనారోగ్యం ప్రబలకుండా విధులు నిర్వహించాలి

### ఖాళీ పోస్టులన్నింటి భర్తీకి సత్వరమే చర్యలు చేపట్టాలి .. అపారిశుధ్యం లేకుండగ డి పి ఓ మరియు జి.వి.ఎం.సి అధికారులు తగు చర్యలు తీసుకోవాలి .. నివేదికలు వాస్తవాలను ప్రతిబింబించాలి

### జిల్లా కలెక్టరు కె.భాస్కర్



విశాఖపట్నం : ప్రజలు అనారోగ్యం బారిన పడినపుడు వైద్య చికిత్సలకోసం అధిక మొత్తాలు వెచ్చించవలసి వస్తోందని ఈ పరిస్థితి మారాలని ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టరు కె.భాస్కర్ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరు వైద్య ఆరోగ్య శాఖ సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు ఆ శాఖలో వివిధ స్థాయిలలో ఖాళీలు, మందుల లభ్యత, స్వైన్ ఫ్లూ, మలేరియా తదితర వ్యాధులకు కారణాలు, మలాథియాన్ సే, ఆశా వర్కర్లు ఇతర ఉద్యోగులకు జీతాల చెల్లింపు, హోమ్ డెలివరీలకు కారణాలు, సి హెచ్ సి లకు స్వంతభవనాల ఏర్పాటు, పారిశుధ్యము, తదితర విషయాల పై కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఏ స్థాయిలో ఖాళీలు ఉన్నా వెంటనే భర్తీకి చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయమై రీజనల్ డైరక్టరు, డి ఎం అండ్ హెచ్ ఓ లు వివరాలతో వచ్చి చర్చించాలన్నారు. ఆశావర్కర్ల ఖాళీలు ఎప్పటికపుడు భర్తీ చేయాలని, ఎల్లపుడు పూర్తి స్థాయిలో ఆశాలు పని చేస్తుండాలన్నారు. ఆశా వర్కర్లు ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగులందరకు ఎప్పటి కపుడు జీతాలు చెల్లింపులు జరగాలన్నారు. సమస్యలుంటే ముందు గానే పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి సబ్ సెంటర్ కు స్వంత భవనాలు ఉండాలన్నారు. స్వంత భవనాలు లేని వాటికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పి హెచ్ సి ల భవనాలు పరిస్థితిపై వివరాలు కోరగా 5పి. హెచ్ సిలకు కొత్త భవనాలు కావాల్సి ఉందని ఎస్టిమేట్స్ సమర్పిందామని జిల్లా వైద్యాధికారి వివరించారు. పి. హెచ్ .సి లు, సి హెచ్ పిలు యితర ప్రభుత్వ వైద్యశాలల్లో ఎల్లపుడు మందులు, ఇంజక్షన్లు వైద్య సేవలకు అవసరమయ్యే సామగ్రి తప్పని సరిగా అందుబాటులో ఉండాలన్నారు.ఏమైనా అయి పోవచ్చినపుడు ముందుగానే ఇండెంటు పెట్టి తెప్పించుకుని ఉపయోగించాలని, అంతేగాని మందులు లేవని బయట తెచ్చుకోమని ఎట్టి పరిస్థితిలోను రోగులకు సూచించరాదని హెచ్చరించారు. రోగులకు శత శాతం వైద్య సేవలు ఖచ్చితంగా అందించాలన్నారు. డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది తప్పని సరిగా ఆసుపత్రులలో అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇమ్యునైజేషన్ యాక్టివిటీలు, వాకివేషన్, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, అనీమిక్ , బరువు తగ్గుదల, మొదలగు విషయాల పై ఐసిడిఎస్ సిబ్బంది పని చేయాలన్నారు. మాతాశిశు మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయని, వాటికి గల కారణాలను విశ్లేషించాలని, వాటిని తగ్గించాలన్నారు.జిల్లాలో బ్లడ్ బ్యాంకులు, స్టోరేజీ యూనిట్లు, రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంక్ మొదలగు వాటిలో నిల్వల పరిస్థితిని చర్చించారు. సబ్ సెంటర్ స్థాయిలో ఎ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీలు మొదలగు వారితో కన్వర్జెన్ మీటింగు జరగాలన్నారు. నిర్దిష్టమైన అజెండాతో వారి సమావేశం జరగాలన్నారు.జిల్లాలో మలేరియా జ్వరాలు రాకుండా మలాథియాన్ సే ఏప్రిల్ మాసంలో ఖచ్చితముగా జరగాలని డి ఎం ఓ ను కలెక్టరు ఆదేశించారు. ప్రతి జిల్లా/మండల అధికారికి 10 గ్రాములు కేటాయింపు చేయాలని వారు సే సక్రమంగా జరిగినదీ లేనిదీ రిపోర్టు చేయాలన్నారు. ఒక్క గ్రామంలో సే సక్రమంగా జరుగ లేదని తెలిసినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. మలేరియా డ్రగ్స్ అందుబాటులో ఉండాలన్నారు. అంత్రాక్స్ వ్యాధి పై చర్చిస్తూ జిల్లాలో అన్ని పశువులకు వాక్సినేషన్ జరిగిందా ఇంకా ఎన్ని జరగాల్సి ఉందో వివరాలను పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరక్టరుతో చర్చించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.తిరుపతిరావు, అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రమేష్, డి సి హెచ్ ఎస్ డా.నాయక్ , కెజి హెచ్ సూపరింటెండెంట్ డా. అర్జున, కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరశింహారావు, చాతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సాయిశివరావు, డి ఎం ఓ మణి, పలువురు వైద్యాధికారులు డి పి ఓ కృష్ణకుమారి, పిడి ఐ సి డి ఎస్, ఎస్ సునంద, ఎ పి ఎం ఎస్ ఐ డి ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతినగర్‌లో నూతన పింఛన్లు పంపిణీ



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిధి జ్యోతినగర్ వద్ద నున్న జీవీఎంసీ వార్డు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన నూతన పింఛన్లలను మంగళవారం టీడీపి నాయకులు డాక్టర్ ఎండి జాకీ రుద్దీన్ లబ్దిదారులకు అంద జేశారు. ఈ సందర్భముగా జీవీఎంసీ జోన్ 4 ఏపీడీఓ చిట్టిబాబు చేతులమీదుగా రెట్టింపైన పింఛన్లను వృద్ధు లకు, వికలాంగులకు అంద జేశారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసు కొవాలని కోరారు. ఈ కార్యక్రములో అర్బన్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి పాలమర శెట్టి శ్రీనివాసరావు, టీడీపీ అధ్యక్షుడు 40 వార్డ్ సీడీఓ వీకే దొర, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ప్రథమ్.. ప్రజల్లో విశ్వసనీయత

ప్రథమ్ సంస్థ ఏటా వెల్లడిస్తున్న విద్యాస్థితి నివేదిక క్షేత్రస్థాయి వాస్తవాలకు నిలువుటద్దంగా నిలిచింది. గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెరిగిన తీరు కొంతఊరట కలిగించింది. అయితే విద్యా ప్రమాణాల విషయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నది. పదాలు, వాక్యాలు చదువగలిగే విద్యార్థుల సంఖ్య గతంలో కన్నా మరింత తగ్గిందని యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(అసర్) వెల్లడించింది. దేశవ్యాప్తంగా 596 జిల్లాల్లోని మూడు నుంచి పదహారేండ్ల వయసున్న ఐదు లక్షలకు పైగా విద్యార్థుల పై విద్యా ప్రమాణాల విషయంలో చేసిన అధ్యయనంలో తేలిన ఈ చేదు నిజాలు మన విద్యావ్యవస్థ దురవస్థను చాటి చెబుతున్నది. 2007తో పోలిస్తే బడిలో చేరని పిల్లల సంఖ్య మూడు శాతం తగ్గింది. కానీ విద్యా ప్రమాణాల్లో మాత్రం 2.8 శాతం పడిపోవటం దిగ్భ్రాంతికరం. అసర్ అధ్యయనం ప్రకారం- ఐదవ తరగతి విద్యార్థుల్లో రెండవ తరగతి స్థాయి పాఠ్యాంశాలు చదువగలిగే విద్యార్థులు 2016లో 47.1 శాతం ఉంటే, 2018 నాటికి అది 43.6 శాతానికి పడిపోయింది. 8వ తరగతి విద్యార్థుల్లో 76.1 శాతం నుంచి 69.5 శాతానికి పడిపోవటం ఆందోళన కలిగించేదే. మెరుగైన విద్యా ప్రమాణాలకు ఉపాధ్యాయుల నియామకమే కీలకం. కానీ దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల పాఠశాలల్లో 10.3 లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే లోపం ఎక్కడ ఉన్నదో తెలుస్తున్నది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, వారి పని విధానం కారణంగానే పల్లె నుంచి పట్టణాల దాకా ప్రాథమిక స్థాయిలో పిల్లల చదువుల కోసం తల్లిదండ్రుల ప్రైవేట్ బాట పడుతున్నారు. తాజా అసర్ అధ్యయనం ప్రకారం ప్రైవేట్ స్కూళ్లలో కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చదువులో మెరుగైన స్థితిలో ఉండటం గమనార్హం. అసర్ రిపోర్టు వెలువడిన రెండు మూడు రోజులు దేశవ్యాప్తంగా చదువుల స్థితిగతులపై చర్చ జరుగటం, ఆ తర్వాత ఆ విషయాన్ని మర్చిపోవటం పరిపాటి అయ్యింది. గత కొన్నేండ్లుగా ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఏటా పాఠశాల విద్యపై అధ్యయన రిపోర్టును వెలువరిస్తూ విద్యా ప్రమాణాల్లో ఉన్న దీన స్థితిని చెబుతూనే ఉన్నది. ఏడెనిమిది తరగతుల విద్యార్థులు సైతం కనీస కూడికలు, తీసివేత లెక్కలు చేయలేని దుస్థితిని చెబుతూనే ఉన్నది. అక్షరాలను గుర్తించి చదువలేని స్థితిని చూపు తూ మన చదువుల దీన హీన స్థితిని గురించి హెచ్చరిస్తూనే ఉన్నది. అయినా విద్యాప్రమాణా ల్లో గుణాత్మక మార్పుల్లో అడుగు ముందుకు పడటం లేదు. మరోవైపు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవటం, ఉపాధ్యాయుల కొరత తదితర అంశాల నెపంతో అసలు సమస్యను దాటవేసే ధోరణి సాగిపోతున్నది. మన దేశీయ సంప్రదాయ విద్యా క్రమాన్ని, ప్రైవేట్ విద్యాసంస్థల తీరుతెన్నులను చూస్తే, విద్యాప్రమాణాలకు మౌలిక వసతులు, సమస్యలు అసలు అవరోధాలే కావని తేటతెల్లమవుతుంది. విద్యా విషయ సమస్య అంతా చదువులు చెప్పే బోధకుల్లోని నిబద్ధతలో ఉన్నది. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లటానికి ఉపాధ్యాయుల తీరు తెన్నులే కారణమని అనేక అధ్యయనాలు చెప్పాయి. పనిచేసే చోటనే ఉండకపోవటం, తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపటం లాంటి చర్యలతో ప్రజలకు ప్రభుత్వ బడులపై పూర్తిగా విశ్వాసం సన్నగిల్లింది. తాజా నివేదికలో ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల్లోనే కన్నా ప్రభుత్వ బడుల్లోనే విద్యాప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని తేలింది. అందరికీ విద్య లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయి. ప్రత్యేక కార్యాచరణలతో విద్యావ్యాప్తికి కృషిచేస్తున్నాయి. అయితే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందాలంటే పేద, ధనిక తేడా లేకుండా అందరికీ ఒకే బడి విధానం అవసరమని కొఠారీ కమిషన్ సూచించింది. కామన్ స్కూల్ విధానంతోనే విద్యాప్రమాణాల్లో విప్లవాత్మక మార్పులకు అవకాశముంటుందని విద్యావేత్తలు ఎప్పటి నుంచో చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోంచే అలహాబాద్ హైకోర్టు నిర్దేశాలు గమనించదగ్గవి. ప్రభుత్వ ఖజానా నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందే ప్రతి ఒక్కరూ అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా తమ పిల్లల్ని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి. అందుకు విరుద్ధంగా వ్యవహరించేవారు ప్రైవేట్ పాఠశాలలకు ఫీజుల రూపంలో ఎంత మొత్తం చెల్లిస్తారో, అంతే మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయాలి. ఆ మొత్తాన్ని ప్రభుత్వ బడుల్లో చేరిన పిల్లల మౌలిక అవసరాల కల్పనకు ఖర్చు చేయాలని అలహాబాద్ హైకో ర్టు సూచించటం గమనించదగ్గది. సరిగ్గా ఈ స్ఫూర్తికి అనుగుణంగానే తెలంగాణ ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యతో పాటు, సంక్షేమ హాస్టళ్లన్నింటిలో మెరుగైన పౌష్టికాహారం అందిస్తున్నది.

## ప్రభుత్వానికి సిగ్గుంటే వెంటనే పరిహారం చెల్లించాలి

### జనసేన సీతారాం మండిపాటు



అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుంటే వెంటనే టి. వెంకుపాలెం గ్రామ రైతులకు పరిహారం చెల్లించాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం అన్నారు. టి. వెంకుపాలెం రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో రైతులు చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 56వ రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ రైతులు, జనసేన కార్యకర్తలతో కలిసి భూసేకరణ జరిగే ప్రదేశంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. అనంతరం దీక్షలను యధావిధిగా కొనసాగించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ రైతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇకపై సహించేది లేదన్నారు. సంపతిపురం మాజీ సర్పంచ్ నంబారు శ్రీను తో కలిసి అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు ఆడుతున్న నాటకంలో భాగంగానే పరిహారం ఇవ్వకుండా భూసేకరణ చేసే అంశం తెరపైకి వచ్చిందన్నారు. జనసేన పార్టీ డిమాండ్ మేరకు పరిహారం చెల్లిస్తే తమ పార్టీకి రైతులు మద్దతు పెరుగుతుందనే భయంతో ఈ తరహాలో బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏది ఏమైనా పరిహారం చెల్లించే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన చెప్పారు. ఈ విషయం పై ఇప్పటికే ఎన్నో ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమన్నారు. తాజాగా రైతుల సమస్యలను దేశ రాష్ట్రపతి ద ృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. అయితే సమస్యకు ఇంత వరకు పరిష్కారం లభించక పోవడంతో ఏపీ అసెంబ్లీ సాక్షిగా ఆందోళన చేపడతామన్నారు. ఈ మేరకు రైతులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం రాత్రి విజయవాడ బయలుదేరి వెళ్తున్నట్టు చెప్పారు. ఎకరాకు పది లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తున్నామని, ప్రభుత్వం ఎంత ఇస్తుందో ప్రకటించి రైతులకు ఆ పరిహారం చెల్లించే వరకూ పోరాటం చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, కాంద్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, పాము పైడిరాజు, మళ్ల రాజా,ఉత్తాడ రామరాజు, గ్రామ రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, బోరరాజు, ఉరుకూటి బాబూరావు, నంబారు రమణ. తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ



ములగాడ: జీవీఎంసీ 49 వాటి పరిధిలో గల ప్రకాష్ నగర్ లో శ్రీ విగ్నేశ్వర వెంకట సాయి వికలాంగుల సంక్షేమ సంఘం లో మంగళవారం ఉదయం కోరమండల్ రిక్రియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సుమారుగా 20 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం కోరమండల్ రిక్రియేషన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి మాట్లాడుతూ వికలాంగులకు ఎప్పుడు మా సంస్థ తోడుగా ఉంటుందని ప్రతి ఒక్కరు వికలాంగులను ఆదరించాలని వారికి ఎల్లప్పుడూ అండగా ఉండాలని వారికి ఎటువంటి అవసరం ఉన్న మేము ఎప్పుడూ తోడుగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం ప్రెసిడెంటు సింగంపల్లి శ్రీనివాసరావు మరియు సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## భూసమస్య పరిష్కారానికి అసెంబ్లీలో పెట్టినందుకు టీడీపీ నాయకుల సంబరాలు



సింహాచలం : సింహాచలం మరియు పంచగ్రామల ప్రజల ఎన్నో ఏళ్ళనుండి ఎదురుచూస్తున్న పంచగ్రామాల భూసమస్య పరిష్కారంనకు టిడిపి ప్రభుత్వం మంగళవారం నాడు భూములు స్థలాలకు రెగ్యూలరైజ్ కు బిల్ అసెంబ్లీలో పెట్టినందుకు గాను రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుగారికి మంత్రి గంటా శ్రీనివసరావు ఎ మ్మెల్యే బండారుసత్యనారాయణ కలెక్టరు ప్రవీణ్ కుమార్ భాస్కర్ సింహాచలదేవస్థాన ఈ ఓ కె .రామచంద్రమోహన్ గార్లకు కృతజ్ఞతలు తెలియచేస్తూ తొలిపావంచవద్ద స్థానిక టిడిపి నాయకులు అప్పన్నకి పుజలుచేసి మెయిన్ రోడ్డులో బాణాసంచాకాల్చి జయహో చంద్రన్న అంటూ సంబరాలు చేసుకున్నారు వీరే కాకుండా ఈ వార్తతో పంచగ్రామలలో సమస్యపరిష్కారంకోసం ఎదురుచూస్తున్న ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి అర్బన్ ఉపాద్యక్షుడు పాశర్ల ప్రసాద్ 72 వ వార్డు అధ్యక్షుడు పిసినివరహానరసింహం టిడిపి నాయకులు మేకకాసు గోపాల్ గు సి డి బాబు లండ శ్రీను గండ్రెడ్డి వెంకటరమణ బంటుబిల్లి రామకృష్ణ రౌతు రాంబాబు శిడగం రాము ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక భవనానికి స్థలం కేటాయింపుపై హర్షం

యలమంచిలి రూరల్ : సామూహిక భవన నిర్మాణానికి పట్టణంలో స్థలం కేటాయించినందుకు మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, చైర్ పర్సన్ పిల్లా రమాకుమారిలకు దర్జీలు కృతజ్ఞతలు తెలిపారు. దర్జీల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సంఘం నాయకులు, దర్జీలు పాల్గని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమకవి సమయం

### ఓటు రాజ్యము

దేవుని సంపద మనుష్యుల్లారా...
దప్పికి కరువు దేశం గాదా?
నడిపిన వారికి దయ వుండాలి?
ఎల్తిగ లేక నడపాలండి.
ఎప్పుడు పోవును పేదరికాలు?
తిప్పలు తోను జనులకు బతుకు
కడిగిన కొలది పేదలు హెచ్చు
తప్పవ యీ బతుకులు ప్రజలకు.
ఓటు రాజ్యము - ధరలకు పెరుగు
ఏమికొందుమా - గుండెకు బెగులు
ఎట్లా... అంటే...?
కాదను కుంటే...?
అట్లా... అయితే..?
పని, పాట్లంతే?
ఐక్య వేదికలు పెడుతున్నా...
చర్చలతోనూ...
కాలయాపనా...
కాలం నడకలు కాలందే...
మాటలు, వరుసలు మాటలవే...
మారేదెప్పుడు మన చోట...
మారేదెప్పుడు పాలన బాట.
జనాలుతో... జగడమాడితే...?
గొప్పకాదురా?
ధరలను బాగ అదుపు చేయరా...
జనాలు మీకు పూజింతురు రా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : విదియ రా.తె.5.42; ధనిష్ట ఉ.7.52; ప.వ.3.49ల 5.35.

బుధవారం 06 -02 -2019

**మేషం:** ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **వృషభం :** ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. **మిధునం :** చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. **కర్కాటకం :** ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. **సింహం :** మొండి బాకా యిలు వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. **కన్య :** నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అను కూలిస్తాయి. **తుల :** దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారా లలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. **వృశ్చికం :** విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. **ధనుస్సు :** వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. **మకరం :** సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యో గులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునః ప్రారం భించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. **కుంభం :** కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు. **మీనం :** కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కు కుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రది ంపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరి ణామాలు ఎదుర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం.

# డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ





ములగాడ : జీవీయంసీ 49వ వార్డు మల్కాపురం పరిధిలోగల ప్రకాష్ నగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం సాయంత్రం జన్మభూమి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పసుపు కుంకుమ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యే గణబాబుకు హారతులు ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలుకుతున్నారని, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళుతున్నామని, అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయంలోకి వస్తే నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చారిత్రకత ఉంటుందని ఆయన అన్నారు.

అనంతరం ఏపిడి గౌరీ శంకర్‌కు సిఓఎం కొండమ్మకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువా కప్పి సన్మానించారు.

అనంతరం వార్డు ఆర్‌పి లందరూ కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా కేకును కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్, మజ్జి మాలి నాయుడు, కాకి పోలిరెడ్డి, శ్రీ లక్ష్మీ, పప్పు శ్రీను, కొత్తపల్లి ప్రభావతి, తోట రత్నం, నీలపు జోగిబాబు, తోట గణేష్, జెర్రిపోతుల నర్సింగ్‌రావు, వూరుకూటీ పైడిరాజు, మజ్జి శ్యామల, సత్తిబాబు, 49వవార్డు ఆర్‌పిలు, అధిక శాతంలో మహిళలు పాల్గొన్నారు.

## నేడు బాలచెంచమ్మ వార్షిక మహోత్సవం

రావికమతం : మండలంలోని గర్నికం బాలచెంచమ్మ వార్షిక వారోత్సవం ఈ నెల 6న నిర్వహించడానికి ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ గ్రామానికి చెందిన బాలచెంచమ్మ సజీవ సహగమనం చెందటంతో గ్రామస్థులు అందరూ గ్రామదేవతగా కొలుస్తున్నారు. ప్రతీ ఇంట్లో మొదటి సంతానానికి బాలచెంచమ్మ పేరు పెట్టడంతో పాటు మొదట పంట అమ్మవారికి నైవేద్యం ఇచ్చిన తర్వాతే గ్రామస్థులు తింటారు. గ్రామంలో నిర్వహిస్తున్న పెళ్లిళ్లకు శతమానాలను సైతం అమ్మవారి వడిలో ఉంచిన తర్వాత భార్య మెడలో కడతారు. దీంతో ఏటా నిర్వహించే వార్షికోత్సవానికి ప్రతీ ఇంట్లో ఉన్న బంధువులు, చుట్టాలతో పాటు ఉత్తరాంధ్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి చీరలు, రవికలు, అరటిగెలలు, పసుపు కుంకుమలు, గాజులు వంటివి మొక్కులు తీర్చుకుంటుంటారు. లక్ష మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనాలు వేసి అందుకు తగిన ఏర్పాట్లు చేశారు.

## కొండపాలెం మాజీ సర్పంచ్ ఓటు గల్లంతు

రోలుగుంట : మండలంలోని కొండపాలెం పంచాయతీకి చెందిన ఓటరు జాబితాలో మాజీ సర్పంచ్ పిల్లా లక్ష్మి ఓటు గల్లంతైంది. ఆమె 2001 నుంచి 2006 వరకూ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్‌గా పని చేశారు. అనంతరం వైసిపిలో చేరారు. ఇటీవల అధికారులు వెల్లడించిన ఓటరు జాబితాలో 459 సీరియల్, హౌస్ నెంబరు 3-17ఎ, జెడ్‌బి1506376 నెంబరుతో తొలగించిన జాబితాలో తమ పేరు ఉండటాన్ని చూసి ఆమె ఆవేదనకు గురయ్యారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# జెడ్‌పీ నిధులతో గ్రామాల అభివృద్ధి

చీడికాడ : మండలంలోని కోనాం పరిధిలో గిరిజన గ్రామాలకు రూ.56 లక్షల జెడ్‌పిటిసి, ఎస్‌సి, ఎస్‌టి ఉమెన్ చైల్డ్ గ్రాంట్ నిధులతో పలు అభివద్ధి పనులు చేపట్టామని జెడ్‌పిటిసి పోలపర్తి సత్యవతి అన్నారు. మండలకేంద్రంలో ఆమె నాయకులు, గిరిజనులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సత్య వతి మాట్లా డుతూ, గుడివాడ, జాజులపాలెం గిరిజన గ్రామాలకు రోడ్లు, వరహాపురం, అర్జునగిరిలో కాలువలు, తాగునీటి బోర్లు, అంగ న్వాడీ భవనాలు, ప్రహరీలు వంటి వాటిని నిర్మించామన్నారు. మరిన్ని నిధులు తీసుకువచ్చి మండల అభివద్ధికి కషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పివిజి కుమార్, మాజీ జెడ్‌పిటిసి సత్యనారాయణరాజు, గాలి సన్యాసిరావు, డి.దాసు, సుంకర దేముళ్లు, వి.పేరయ్య, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి : ఏఎస్‌పీ

ఎస్.రాయవరం : వాహనదారులు నిబంధనలు పాటించాలని నర్సీపట్నం ఎఎస్‌పి అరీఫ్ హఫీజ్ అన్నారు. అడ్డురోడ్డులో ఉన్న నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో 30 వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రహదారిపై వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. ప్రతి వాహనంనకు అన్ని రికార్డులు కలిగి వుండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ఇప్పటికే ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 10వతేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నక్కపల్లి సిఐ ఎస్.విజయ్‌కుమార్, యలమంచిలి సిఐ విజయనాథ్, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట ఎస్‌ఐలు కె.కుమార్ స్వామి, సింహాచలం, రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్‌ఐ సూర్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10వతరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధన

చీడికాడ : మండలంలోని 10వతరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో గంగరాజు తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 11వతేదీ వరకు ఈ ప్రత్యేక బోధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి మండలంలోని 11 ఉన్నత పాఠశాలకు చెందిన 80మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. వీరికి నిష్ణాతులైను ఉపాధ్యాయులచే సందేశాలు నివృత్తి జరుగుతుందని కావున మండలంలోని ఉపాధ్యాయులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు స్టేషనరీ కిట్లు అందజేత



భీమునిపట్నం : చిట్టివలస బి ఆర్ అంబేద్కర్ స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు త్వరలో హాజరుకానున్న పబ్లిక్ పరీక్షల నిమిత్తం స్టేషనరీ కిట్లను భీమిలీ నియోజకవర్గ జనసేన నాయకులు ఆలీవర్ రాయి అందజేశారు. పిల్లలతో ఆయన కాసేపు మాట్లాడి వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. పట్టుదల, కృషి, సమన్వయం పాటిస్తే తప్పక విజయం సాధిస్తారని చెప్పి మంచి ఫలితాలు పొందాలని వారిని ఆశీర్వదించారు. స్కూల్ హెడ్ మాస్టర్ మరియు వారి సిబ్బంది తో పాటు జనసైనికులు వినోద్, శివ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలపై వివక్ష తగదు: సదస్సులులో ముస్లిం

విజయనగరం: ఉత్తరాంధ్రాల్లో మూడు జిల్లాల్లో 4 లక్షల పైచిలుకు ముస్లిం జనాభా ఉన్నారు. కానీ ఒక్క ప్రజాప్రతినిధి కానీ, లేరనిఅబ్దుల్ అజాద్ సేవా సంఘ ప్రతినిధి , జమాత్-ఏ- ఇస్లాం నాయకులుఅబ్దుల్ అజాద్ (విశాఖ) అన్నారు.గతంలో విశాఖలో దక్షిణ నియోజవర్గం నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఎన్నికనకైయ్యారని ఆయన తెలిపారు. మంగళవారం స్థానిక షాదీ ఖానాలో జరిగిన ఉత్తరాంధ్ర రాజకీయ చైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. కానీ తదుపరి ముస్లిం లకు ప్రాతినిధ్యంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి నుంచి శ్రీకాకుళం వరకు ఐదు జిల్లాలకు ఒక్క ప్రజాప్రతినిధి కూడా లేకపోవడం విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుం ముస్లిములు రాష్ట్రంలో, దేశంలో సామాజిక, ఆర్ధిక, రాజకీయంగా ఎంతో వెనుకబడ్డారని, వారిని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని అఆయన అన్నారు. జస్టిస్ రాజేంద్ర సచార్, రంగనాధమిశ్రా కమీషన్లు ఇచ్చిన నివేదికలో ముస్లిం స్థితిగతిలు అన్ని వర్గాల కన్నా దయనీయ పరిస్థితిలో ఉందని తెలిపారు. నివేదిక సమర్పించినా పదేళ్ళుగా ఏ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సమస్యలు విన్నవించుకునేందుకు ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరం. ముఖ్యమైన పార్టీలు ఈ విషయమై ఆలోచించాలని ఆయన కోరారు. విశాఖ ఉత్తర నియోజకవర్గానికి ముస్లిం రిజర్వేషన్‌గా అసంబ్లీ టిక్కెట్టు ఇవ్వాలని కోరారు. ఏ పార్టీ ఆమేరకు కృషిచేస్తుందో వారికే మా మద్ధతని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హబీద్,దేశం నాయకులు భాషా, వఖారి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరా పథకంపై అవగాహన



కంచరపాలెం : ఆసియా అభివృద్ధి బ్యాంకు నిధులతో విశాఖపట్నంలో 24× 7 మంచినీటి సరఫరా పథకం కింద గ్రేటర్ విశాఖ జివిఎంసి ఆధ్వర్యంలో ఎన్సిసి సంస్థ వారు నిర్మిస్తున్న పైపులైను నిర్మాణాలు పనులు గాను మంచినీటి సరఫరా పథకం పై స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ మేరకు స్థానిక జీవీఎంసీ 43 వార్డ్ రామ మూర్తి పంతులు పేట మహాత్మా గాంధీ గ్రంథలయములో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో జీవించే సిబ్బంది మరియు ఎన్సీసీ సిబ్బంది సంయుక్తంగా కలిసి స్థానికులకు మంచినీటి సరఫరా పథకం పై అవగాహన కల్పించి పలు సూచనలు సలహాలు చేశారు .ఈ సందర్భముగా వాటర్ వర్క్స్ డీ ఈ మహేష్ మాట్లాడుతూ ఈ మంచి నీటి సరఫరా ప్రాజెక్ట్ పూర్తి అయితే నగర వాసులకు 24 గంటలు మంచి నీరు ప్రజలకు చెరువులో ఉంటుందని ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించాలని ఆయన పేర్కొన్నారు అదే విధంగా ఈ ప్రాజెక్టు ద్వారా ఎన్ సిసి సంస్థ ద్వారా 9.4 మిలియన్ ఉపాధి అవకాశాలు స్కిల్డ డెవలప్మెంట్ ద్వారా నగరంలో ఇతర్రత ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు ఈ కంపెనీ ద్వారా లభిస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు .కనుక ప్రాజెక్టు రోడ్డు రవాణాకు అంతరాయం కలగకుండా స్కూలు పిల్లలు ఆఫీసు కెళ్ళే వారు ప్రయాణాలు చేవారు ముందస్తు జాగ్రత్తలు వహించాలని ఆయన సందర్భంగా పేర్కొన్నారు .సామాజిక మరియు భద్రత అవగాహన బృందాన్ని ఎన్సీసీ లిమిటెడ్ వారు ప్రతి ప్రాంతాల్లో ఏర్పాటు చేశారన్నారు. కనుక మంచినీటి సరఫరా పైపులైను పనులు చేయుచున్న ఎన్సిసి వారికి మీ విలువైన సలహాలు సూచనలు అందజేసి సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎంఎస్సీ సిబ్బంది అబ్రహం సంతోష్, ఏ వీర్రాజు, అంజయ్య కుమార్, అవినాష్, బి.శ్రీనివాసరావు మరియు స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనం ప్రారంభం

చోడవరం : స్థానిక మండలంలోని ఎమ్మెల్యే కెఎస్ఎన్.రాజు ఆధ్వర్యంలో దళితుల ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ చేతులమీదుగా అంబేద్కర్ భవనాన్ని ఓపెన్ చేశారు. మరియు పసుపు కుంకుమ పథకంలో ప్రతి డ్వాక్రా మహిళకు పదివేలు చెక్కులను ఎస్సి చైర్మన్ జూపూడీ ప్రభాకర్ చేతులమీదుగా ఇప్పించారు.

చంద్రన్న పెళ్లికానుక తురాయి విజయకు ముప్పయి ఐదువేలు ఇప్పించారు ప్రభాకర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇరవై నాలుగుకోట్ల ముప్పయ్ లక్షలు మంజూరు చేసారంటూ ఈరోజు ప్రతి దళితుడికి లోన్ సదుపాయాలు కల్పించారంటూ ఆటోలకు కార్లకు పదిహేను లక్షలవరకు లోన్ సదుపాయం కల్పించారంటూ అంబేత్కర్ భవనానికి 30 లక్షలు గ్రాంటు ఇచ్చారు. ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసు పదిలక్షలు ఇచ్చారంటూ ఇంతవరకు ఏప్రభుత్వం నోచుకోక ఇదితెలుగుదేశం ప్రభుత్వంలో జరగడం ఆనందదాయకమంటూ అన్నారు పసుపు కుంకుమ పథకంలో కూడా రాష్ట్రంలో అరవైఏడుకోట్లు. ట్ల అరవైరెండులక్షల ఇరవైవేలు ప్రతి డ్వాక్రామహిళకు పదివేలు ఇస్తున్నారంటూ అన్నారు. రాజు మాట్లాడుతూ ప్రతిఇంటికి కొళాయి కనెక్షన్ మరియు ఇళ్లులేని ప్రతిఒక్కరికి ఇల్లుకల్పిస్తామని దీనికొరకుచీడికాడ రోడ్డులో ఇరవై ఎకరాలు కేటాయించమంటూ నాలుగువేల ఇళ్లకు బాబు చెప్పడం జరిగింది అన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మచ్చిరాజు, ఎంపీపీ కొండతల్లి ఫ్యాక్టరీ చైర్మన్ మల్లునాయుడు, ఎంపిడిఓ చిట్టిరాజు మరియు మహిళాసంఘాలు పాల్గొన్నారు.

## ఆటోలపై జీవితకాలపు పన్ను రద్దు చేయడంతో

# 300 ఆటోలతో భారీ ర్యాలీ



ఆటో ర్యాలీలో పాల్గొన్న విజయ్

నర్సీపట్నం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆటోలపై ఉన్న లైఫ్ టాక్స్‌ను రద్దు చేసినందుకు కృతజ్ఞతగా నర్సీపట్నంలో మంగళవారం నర్సీపట్నం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో 300 ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యువ నాయకులు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ పాల్గొని సిబిఎం కాంపౌండ్ నుండి శ్రీకన్య కూడలి వరకు స్వయంగా ఆటోని నడిపారు. సిబిఎం కాంపౌండ్ నుండి అబీద్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి అబీద్‌సెంటర్‌లో చంద్రబాబు, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం అబీద్ సెంటర్ నుండి శ్రీకన్య కూడలీ వరకు ర్యాలీని కొనసాగించి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఆటోలు, ట్రాక్టర్లపై జీవితకాలపు పన్నును రద్దు చేయడంతో వాటిపై ఆధారపడి జీవిస్తున్న రాష్ట్రంలో 10 లక్షల పేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆటో డ్రైవర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటో నడిపితే 200 కూడా మిగలడం చాలా కష్టతరమౌతుందన్నారు. ఈ తరుణంలో ఆటోలపై జీవితకాలపు పన్నును రద్దు చేయడమన్నది ఆటో కార్మికుల కొంతవరకు భారాన్ని తగ్గించడం ఎంతో ఆనందించదగ్గ విషయమన్నారు. రాష్ట్రం విడిపోయి అప్పులు, లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ఇటువంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకునే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆనాడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే కాకుండా ప్రజాసంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కూడా ప్రవేశపెట్టిన ఘనత టీడీపీ పార్టీకి దక్కుతుందన్నారు. ఈ ర్యాలీలో నర్సీపట్నం, నాతవరం, రోలుగుంట, కోటవురట్ల, గొలుగొండ మండలాల ఆటో యూనియన్ నాయకులు, ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.



జీవీయంసీ 28వ వార్డు అల్లిపురం, బంగారమ్మ మెట్ట, సామాజిక భవనం లో మంగళవారం 28వవార్డు అధ్యక్షులు బంటుపల్లి సూర్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ, గాజులు, చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, జన్మభూమి కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్ల కోసం దరఖాస్తు చేసుకోండి



అనకాపల్లి : రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ తరపున శాసన సభకు అసెంబ్లీకీ పోటీ చేయాలనుకునే ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తు చేసుకోవాలని అనకాపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కన్వినర్ అయ్యార్ గంగాధర్ విజ్ఞప్తి చేసారు. మంగళవారం స్ధానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఏపిలో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఐ.ఆర్.గంగాధర్ తెలిపారు. అనకాపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుండి అసెంబ్లీ,పార్లమెంట్ నియ్జెజకవర్గాలలో పోటీ చేసే ఆశావాహులు ఈ నెల 7 నుండి 10 వరకు విశాఖపట్నం సిటీ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీనువాసరావు గారి వద్ద ధరఖాస్తులు దాఖలు చేయాలని గంగాధర్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయు వ్యక్తులు అసెంబ్లీకి 2000/-, పార్లమ్నెంట్ కి పై5000/- ధరఖాస్తు ఫీజు చెల్లించి పై తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 మధ్య ధరఖాస్తులు దాఖలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో పట్టణ ఉపాధ్యక్ష,ప్రధాన కార్యదర్శి తుట్టా రమణ,మ్నెగలపల్లి సుబ్బారావు,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెలుగుల బాబురావు,ఎగ్గాడ భాస్కరరావు,కశింకోట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మలపురెడ్డి కోటేశ్వరరావు,ఒమ్మి రమణ,డిసిసి కార్యదర్శి కత్తెర శ్రీధర్,మహిళా కాంగ్రెస్ నియ్జెజకవర్గ అధ్యక్షురాలు ఎందుర్తి గౌరీ, ఎస్సీసెల్ జిల్లా నాయకులు కోన ప్రభాకర్, గౌరీపట్నపు గున్నబాబు పాల్గొన్నారు.



పరవాడ మండలము తాణాంగ్రామంలో జరిగినపసుపుకుంకుమకార్యక్రమం మరియుఆడిటోరియం శంకుస్థాపనకుముఖ్యఅతీథిగా హజరైన బిసిసంక్షేమశాఖ మంత్రివర్యులు కింజరాపుఅచ్చెన్నాయుడు ని శాలువతోసన్మానించిన తాణాం టిడిపి నాయకులు వర్రిపరిదేశినాయుడు..

# మీసేవ కో-ఆర్డినేటర్ల సంఘం ఏర్పాటు

ఎస్.రాయవరం : మండలంలో మీ సేవా కేంద్రాల కో-ఆర్డినేటర్ల మండల సంఘం ఏర్పాటయింది. మండలంలో గోకులపాడు గ్రామంలో మీ సేవ కోఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సంఘం ఏర్పాటు చేయగా మండల అధ్యక్షుడు ముత్తా గోవిందరావు, ఉపాధ్యక్షుడు నానేపల్లి బాబూజీ, కార్యదర్శిగా కోరుబిల్లి కృష్ణ, సహాయ కార్యదర్శిగా వాసుపల్లి మర్రియ్య, ట్రెజరర్‌గా దండు పెద్దిరాజు ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కమిటీ సభ్యులుగా సమ్మెంగి నానాజీ, వీవీఎస్ఎన్ రాజును నియమించినట్లు మండల కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి జోగారావు, ఎం.నాగేశ్వరరావు, ఎం.గోవిందరావు, ఎస్.నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# రూ.56 లక్షలతో రోడ్లు

చీడికాడ : ఏజెన్సీ గ్రామంలో రూ. 56 లక్షలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు జెడ్పీటీసీ పి.సత్యవతి తెలిపారు. ఆమె చీడికాడలో విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధుల నుంచి కోనాం శివారు గిరిజన గ్రామాల్లో రోడ్లు నిర్మించేందుకు గాను ఈ నిధులు కేటాయిస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే ఏళ్ళ తర బడి నెలకొన్న సమస్యలను జెడ్పీటీసీ కృషి చేయడంపై ఆయా గ్రామా లకు చెందిన గిరిజనులు కె.ఈశ్వరరావు, పేరయ్య, గాలి సన్యాసిరావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.విజీ కుమార్, వి.సత్యనారాయణ, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మహారాజశ్రీ ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.యస్.నెం. 114/2017**

**చిన్నం సుందర రామారెడ్డి ...వాది**
**మరియు**
**1) అడ్డూరి ప్రసాద్‌బాబు**
**2) పగడాల నూకరాజు ...ప్రతివాదులు**
**టు :**
**1వ ప్రతివాది :**
**అడ్డూరి ప్రసాద్‌బాబు, S/o. వెంకటేశు,**
**ఉపాధ్యాయుడు (SGT) MPP School**
**జడ్డంగి, అన్నవరం గ్రామము,**
**ఏలేశ్వరం మండలం,**
**తూర్పు గోదావరి జిల్లా.**

పై పేర్కొన్న వాది అయిన చిన్నం సుందర రామారెడ్డిగారు తనకు రావలసిన దావా సొమ్ము, దరిమిల వడ్డీ మరియు కోర్టు ఖర్చులతో సహా మీ వద్ద నుండి మరియు 2వ ప్రతివాది నుండి రాబట్టే నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. పై నెంబరు దావాలో మీకు సమను అమలు కానందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు జారీ చేసి, మీ యొక్క హాజరు నిమిత్తం **తేది.22-02-2019కి** వాయిదా వేసియున్నారు.

కావున ఆ దినం అనగా **తే: 22-02-2019న ఉదయం 10:30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు వున్న యెడల తెలియజేయవలసిందిగా కోరడమైనది. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించడం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 22-02-2019**

ఆమదాలవలస
04-02-2019

**బి.గోవిందరాజు**
**వాది తరపు అడ్వకేటు**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM.**
**I.A.656/ IN O.S.37/2013**

**Between**
**Maddi Sanyasi Rao & 2 others ...Plaintiffs/Petitioners**
**And**
**Botsa Guruvulu(Died) & others ...Respondents/Defendants**

**To**
**R3) Botsa Appalakonda,**
**D/o.(L) Guruvulu, Hindu, 35 yrs,**
**R/at.D.No: 1-2-78, Near BHPV,**
**Akkireddypalem,**
**Visakhapatnam.**
**R4) Botsa Lakshmi**
**D/o.(L) Guruvulu, Hindu, 33 yrs,**
**R/at.D.No: 1-2-78, Near BHPV,**
**Akkireddypalem,**
**Visakhapatnam.**

**NOTICE**

ఇందుమూలంగా ప్రజల యావన్మందికి తెలియజేయునది ఏమనగా Botsa Guruvulu లకు మిమ్మల్ని వారసులుగా చేర్చమని పెట్టిన పిటిషన్ alatementను set a side చేయమని కోరుచూ పై పిటిషన్ వాదిగారు పెట్టినందున, పై నెంబరు దావా వాయిదా **తేది 25-02-2019**న మీ తాలూకా హాజరు నిమిత్తం వాయిదా అయ్యి వుంది. కావున పై వాయిదాకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో తేది **25-02-2019**న హాజరు అయ్యి మీ తరపున వాదన తెలియజేసుకోవలెను. లేనిచో మీ పరోక్ష ముగా శ్రీ కోర్టు వారు వాది వారికి డిక్రీ ఇవ్వడం జరుగునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

**By Order**
**(పిటిషనర్ తరపు న్యాయవాది)**
**M.V.Parvateesam**
**Advocate & Notary**
**#11-30-21, Subash Road,**
**Bheemunipatnam-531 163**
**9849652677, 229021.**

Bheemunipatnam
Dt : 05/ 02/ 2019

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM.**
**I.A.657/ IN O.S.37/2013**

**Between**
**Maddi Sanyasi Rao & 2 others ...Plaintiffs/Petitioners**
**And**
**Botsa Guruvulu(Died) & others ...Respondents/Defendants**

**To**
**R3) Botsa Appalakonda,**
**D/o.(L) Guruvulu, Hindu, 35 yrs,**
**R/at.D.No: 1-2-78, Near BHPV,**
**Akkireddypalem,**
**Visakhapatnam.**
**R4) Botsa Lakshmi**
**D/o.(L) Guruvulu, Hindu, 33 yrs,**
**R/at.D.No: 1-2-78, Near BHPV,**
**Akkireddypalem,**
**Visakhapatnam.**

**NOTICE**

ఇందుమూలంగా ప్రజల యావన్మందికి తెలియజేయునది ఏమనగా Botsa Guruvulu లకు మిమ్మల్ని వారసులుగా చేర్చమని పై నెంబరు దావాలో వాదిగారు పిటిషన్ పెట్టినందున, పై నెంబరు దావా వాయిదా **తేది 25-02-2019**న మీ తాలూకా హాజరు నిమిత్తం వాయిదా అయ్యి వుంది. కావున పై వాయిదాకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో తేది **25-02-2019**న హాజరు అయ్యి మీ తరపున వాదన తెలియజేసుకోవలెను. లేనిచో మీ పరోక్ష ముగా శ్రీ కోర్టు వారు వాది వారికి డిక్రీ ఇవ్వడం జరుగునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

**By Order**
**(పిటిషనర్ తరపు న్యాయవాది)**
**M.V.Parvateesam**
**Advocate & Notary**
**#11-30-21, Subash Road,**
**Bheemunipatnam-531 163**
**9849652677, 229021.**

Bheemunipatnam
Dt : 05/ 02/ 2019

# నైతికంగా తప్పుల వలనే ఇబ్బందులు

## - డాక్టర్ కర్రా వీరభద్రం



అమలాపురం : పరిశీలనలో ఏ గృహం పూర్తిగా అపకారంగాని, ఉపకారం గాని చేయదని, గృహస్తుని యొక్క నైతికంగా చేసిన తప్పులు వలనే ఎక్కువగా ఇబ్బందులు పడతారని ప్రముఖ వాస్తు, జ్యోతిష పండితులు డాక్టర్ కర్రా వీరభద్రం అన్నారు. మంత్ర విద్వాన్ పురస్కారం పొందిన సందర్భంగా మంగళ వారంనాడు స్థానిక మంచినీటి చెరువు గట్టు వినా యకుని గుడి వద్ద ఆయనను దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గృహాలకు నైసర్గ వాస్తు బలంగా ఉండటం, ఊరిలో దేవాలయా లు ధూపదీప నైవేద్యాలతో సంతృప్తిగా ఉండటం వలన గ్రామంలో మంచి జరుగుతూ ఉంటుందని అన్నారు.

ఈ కార్య క్రమంలో లక్కోజు వీరబ్రహ్మం, ఇ.వి.ఎస్.కృష్ణా రావు, ముత్యాల రాజా, సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటితో నిత్యం అవస్థలు

మధురవాడ: వైయస్సార్ నగర్ నుంచి శివశక్తి నగర్ వెళ్లే రహదారివద్ద కాలువ నుంచి మురు గు నిత్యం రోడ్డుపైకి రావడంతో నానా అవస్థలు పడుతున్న స్థానికులు. శివశక్తి నగర్ కాలనీ నుంచి వచ్చే కాలువ, కొంతమేర నిర్మించి వదిలి వేయడంతో కాలనీ వాడుక మురుగునీరంతా ఆ కాలువ గుండా వచ్చి రోడ్డుపై పారడంతో వైయస్సార్ నగర్, శివశక్తి నగర్ కాలనీ వాసులకు అదే రహదారి కావడంతో అనేక అవస్థలకు లోనవు తున్నరు, ఒక్కొక్కసారి నడిచి వెళ్లే వారి పక్క నుంచి వాహనాలు వెళితే ఆ మురుగు తుల్లి నడిచి వెళ్లే వారిపైపడి ఇబ్బందులు ఇక్కడ ఉన్న వారము ఎదుర్కొంటున్నామని స్థానికలు అన్నారు, అంతేగాకుండా నిత్యం రోడ్డుపై మురుగు ప్రవహించడం వలన రోడ్డు కాస్త గుంతల గుంతలగా మారిపోయిందని వెంటనే జీ.వీ.ఎం.సీ. అధికారులు స్పందించి ఈ రోడ్డు వరకు నిర్మించి వదిలివేసిన కాలువను రోడ్డుకి అవతల వరకు నిర్మాణం చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని పరిస్థితిని గమనించి అధికారులు కాలువ నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# విశ్వంత్ అకాలమృతి - శోక సముద్రంలో కుటుంబ సభ్యులు

పెద్దాపురం: పెద్దాపురం పట్టణానికి చెందిన ప్రముఖ చేనేత సిల్కు వ్యాపారస్థులు ఇనుమర్తి వెంకన్న బ్రదర్స్‌కి చెందిన ఇనుమర్తి బద్రరావు, శ్రీమతి రాజరాజేశ్వరి దంపతుల ప్రథమ కుమారుడు ఇనుమర్తి విశ్వంత్ విశాఖపట్టణంలో అకాల మృతి చెందాడు.

విశ్వంత్ వైజాగ్‌లో ఒక కళాశాలలో బి.టెక్ ఇంజనీరింగ్ చదువుతూ స్నేహితులతో కలిసి అపార్టుమెంట్‌లో నివశిస్తున్నాడు. 4వ తేదీన తోటి విద్యార్థులు కళాశాలకు వెళ్ళగా విశ్వంత్ మాత్రం గదిలో ఉరివేసుకున్నట్లు స్నేహితులు ద్వారా సమాచారం పోలీసులకు తెలిసింది. అనంతరం అన్ని కార్యక్రమాలు పూర్తి అయిన తరువాత 5వ తేదీ సాయంత్రం విశ్వంత్ మృత దేహాన్ని పెద్దాపురం ఇనుమర్తి కుటుంబ సభ్యులకు అందచేయబడినది. దీనితో పెద్దాపురంలో వస్త్ర వ్యాపారులు, కుటుంబసభ్యులు విశ్వంత్ మృతదేహాన్ని చూసి శోకసముద్రంలో మునిగితల్లడిల్లారు. ముఖ్యంగా కొంతమంది సొమ్మ సిల్లిపోవడం అందర్ని కలిచివేసింది. అతని ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులు భగవంతుని ప్రార్థించారు.

# 30వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు



అన్నవరం: తూ.గో జిల్లా అన్నవరం స్థానిక శ్రీ సత్య దేవ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం 30 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వారోత్సవా లకు ముఖ్యఅతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పరంధామ రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు భద్రత మన అందరి బాధ్యతగా తీసుకొని భద్రతతో కూడిన ప్రయాణ ము తప్పనిసరిగా చేయాలని సూచించారు. అలాగే రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడిపి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచిం చారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు నడిపే టప్పుడు వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అలాగే ప్రతీ వాహనదారులు వెనక తమ కుటుంబాలు ఆధారపడి ఉంటాయని తెలిపారు.

ముఖ్యంగా వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం ఏసీ ఈరంకి.జగన్నాథరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డొంకాడ.గిరి, నేషనల్ హైవే కాంట్రాక్టర్ రవికుమార్, దేవస్థానం ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జ్ వర్మ, నేషనల్ హైవే ఏవో బాపిరాజు, హైవేస్ సేఫ్టీ మేనేజర్ అశోక్ అదేవిధంగా అన్నవరం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ యానా పల్లి. సత్యనారాయణ మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఆటో యజమానులు మరియు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎమ్ఎమ్‌కు సెలక్షన్ అయిన జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ కోసం పక్కుర్తి. చిన్న, గుత్తుర్తి. శాంతి అను విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నిర్మలా కుమారి తెలిపారు.

ఎంపికైన ఇరువురు విద్యార్థులకు సంవత్సరానికి రూ.12,000/- స్కాలర్ షిప్ చొప్పున డిగ్రీ స్థాయి వరకు ఇస్తారని పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు శర్మ గారు తెలిపారు. ఈ సందర్భంగా స్కాలర్ షిప్ రావడన కోసం కష్టపడిన ఇరువురు విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయులు రవి మాష్టారు తదితరులకు ఎమ్ఇవో రమణ ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# పరవాడ బాయ్స్ హస్టల్‌ను సందర్శించిన ఎమ్ఇఒ



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గల బాయ్స్ హస్టల్‌ను మంగళవారము విద్యాశాఖాదికారి ఎమ్ .సునీత సందర్శించారు. అక్కడవున్న విద్యార్థుల అరోగ్య పరిస్దితులు గురించి అరాతీసారు. ఇద్ధరు ముగ్గరు విద్యార్థులుకు జ్వరము వుందని గ్రహించిన ఆమె వెంటనే హాస్పటల్‌కు తీసుకువెళ్ళామని సిబ్బందికి సూచించారు. విద్యార్థులుపట్ల ఎవ్వరైనా అశ్రద్ధవహిస్తే సహించేది లేదని ఈ సందర్భంగ అమె అన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

విశాఖపట్నం: విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థి వయస్సు ధరఖాస్తు చేసేనాటికి 18 సంవత్సరాలు పైబడి తేది 01-07-2019 నాటికి 52 (42+10)సంవత్సరాలు దాటి ఉండరాదు అన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేది 20-02-19 అన్నారు. అంధులకు (28 పోస్టులు), బధిరులకు (10), శారీరక వైకల్యంగల వారికి (9) పోస్టులు కలవుఅన్నారు. అవసరమైన కనీస అర్హతలు తెలియజేసే పూర్తి నోటిఫికేషన్, పోస్టుల వారీగా వివరాలు, సూచనలు మరియు దరఖాస్తు ఫారంతో సహా http://visakhapatnam.nic.in వెబ్ సైట్ నుండి పొందవచ్చు అన్నారు. పూర్తి చేయబడిన దరఖాస్తులు రిజిస్టర్ పోస్టు ద్వారా సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ, రాణి చంద్రమణి దేవి ఆసుపత్రి ప్రాంగణం, పెదవాల్తేరు జంక్షన్ విశాఖపట్నం - 530017 అను చిరునామాకు తేది 20-02-19 సాయంత్రం 5 గంటలలోపు అందెలా లేదా స్వయంగా గాని లేదా తన ప్రతినిధితోకాని వచ్చి దరఖాస్తులు పరిశీలింపజేసుకొని తగిన రశీదు పొందవచ్చన్నారు. గడువు తేదీ తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించబడవు అని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అందరికీ విద్య-అందరిదీ బాధ్యత ...

## - ఎం.ఈ.ఒ. అచ్యుతరావు

చోడవరం : అందరికీ విద్య-అందరిదీ బాధ్యత అని మం డల విద్యాశాఖాధికారి అచ్యుత రావు తెలియజేసారు. స్థానిక భవిత కేంద్రంలో మంగళ వారం పాఠశాల యాజమాన్య కమిటీతో ఏర్పాటైన సమావేశం లో ఎం.ఈ.ఒ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఒ. మాట్లా డుతూ పిల్లల చదువు విష యంలో అందరూ సమాన బాధ్యత వహించాలని తెలి పారు. సకలాంగులతో సమా నంగా దివ్యాంగులకు కూడా అందజేస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పిల్లలను చే ర్పించాలన్నారు. ప్రైవేటు పాఠ శాలలకు ధీటుగా ప్రభుత్వం అందజేస్తున్న ఉచితమైన, నాణ్యమైన విద్య అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల హెచ్. ఎం. క్రిష్ణకుమారి, టి.వి.రమ ణ, భవిత కేంద్రం ఉపాధ్యా యులు రాజు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# వైశ్యకార్పోరేషన్‌కు నిధులు పెంపుపై హర్షం



అమలాపురం: ఇటివల అమలాపురం వచ్చిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమలను, మున్సిపల్ శాఖమంత్రి నారాయణలు అమలాపురం పర్యటించిన సందర్భంలో తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపఅధ్యక్షులు వరదాసూరి బాబు, అమలాపురం వైశ్య సంఘం అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, కార్యదర్శి నంబూరి మూర్తి బాబు పిఆర్ఓ కాళకూరి బుజ్జి తదితరలు కలిసి వైశ్య కార్పోరేషన్ కేటాయించిన రూ. 30కోట్ల నిదులను పెంచాలని వినతి పత్రం సమర్పించగా మంగళవారం జరిగిన బడ్జెట్ లో రూ. 50కోట్లకు పెంచినట్లు ప్రకటించటంపట్ల అమలాపురం ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేసింది.

# 47 వ వార్డు పరిధిలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం



మల్కాపురం: జీవీఎంసీ 47 వ వార్డు పరిధిలో గల ములగాడ హౌసింగ్ కాలనీ లో అంబేద్కర్ విగ్రహం వద్ద సాయంత్రం రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగింది 47 వార్డు అధ్యక్షులుపుర్రి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు మళ్ళా విజయ ప్రసాద్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం లో అన్ని సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా ఎక్కడికి అక్కడ మోసపూరితమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మభ్య పెడుతున్నారని ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశానికి ఓటమి తప్పదని జగనన్న అధికారంలోకి వస్తేనే ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం జరుగుతుందని అదేవిధంగా స్థానిక సమస్యలు ఎక్కడికి అక్కడ నిలిచి పోయాయని ఈ సమస్యలు తీరాలంటే వై ఎస్ ఆర్ సి పి అధికారంలోకి రావాలని ఆయన అన్నారు అనంతరం స్థానిక మహిళలు అందరకు ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ పిల్ల కన్నబాబు తోనంగివెంకటరమణి మళ్ళాధనాలత కొల్లి నూకరెడ్డి బుద్ధ భాస్కర్ ధర్మల అప్పారావు కొరడా రవి అప్పారావు సన్యాసిరావు మరియు పార్టీ నాయకులు అధిక శాతంలో మహిళలు పాల్గొన్నారు

# రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన సదస్సు



విశాఖపట్నం: స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలో రహదారి భద్రతా వారోత్సవాలు సందర్భంగా సంబంధిత అధికారులు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు విద్యార్థులుగా తమ వంతు సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా వాహనం యొక్క డాక్యుమెంట్లు లేకుండా జాతీయ రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్నారన్నారు. ఈ విధానం వల్ల ప్రాణాలను సైతం కోల్పోవలసి వస్తుందన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం వల్ల చాలా వరకు ప్రమాదాల నుంచి బయటపడవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలు పొందిన ఇంటర్ విద్యార్థిని ఆలీష్ థెరిస్సా, మరియు పదో తరగతి విద్యార్థి యు.సాయిరాజ్‌కు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్, రోడ్డు భద్రతా అధికారులు పాల్గొన్నారు.

# భద్రత పాటించి సురక్షితముగా గమ్యం చేరాలి

## : ఎస్ఐ జి. నారాయణరావు



యలమంచిలి, ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ భద్రత పాటించి సురక్షితముగా గమ్యం చేరాలని ఇంటి వద్ద ఎదురు చూసేవారికి క్షేమంగా కనిపించాలని స్థానిక ఎస్ఐ జి. నారాయణరావు కోరారు. జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం యలమంచిలి పట్టణంలో అవగాహన ర్యాలీ జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఆర్.టి.సి కాంప్లెక్స్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి బొమ్మ వరకు పోలీసు అవగాహన ర్యాలీ నిర్వహించారు ప్రతి ఒక్కరు సీటు బెల్టు పెట్టుకోవాలని అలాగే ప్రయాణం చేసేటప్పుడు హెల్మెంట్ వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరిని ఆయన కోరారు. తల్లితండ్రులు పిల్లాలపై ప్రేమతో ద్విచక్ర వాహనాలు అప్పగిస్తున్నారు వేగంగా డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు కడుపుకోత మిగుల్చుతున్నారు అని అన్నారు. బైకులు ఇచ్చి గారాబుము చేయవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# అంకెల గారడీ, ఎన్నికల బడ్జెట్: సిపిఐ(ఎం)



విశాఖపట్నం: మంగళవారం శాసనసభలో 2019-20 సంత్సరానికి రూ.2,26,177 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ఈరోజు ఆర్థిక శాఖా మంత్రి యనమల రామకృష్టుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రచార ఆర్భాటాలు తప్ప అభివృద్ధిపట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని మరోసారి రుజువైంది. ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీగాను, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అనేక తాయిలాలు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఓట్లకోసం అంకెల గారడీలకే పరిమితమైంది. వాస్తవ విరుద్ధంగా కేటాయింపు చేసి ప్రజలను మోసగించే విధంగా ఈ బడ్జెట్‌ను రూపొందించారు. ఈ బడ్జెట్‌లో అన్నదాత సుఖీభవతో సహా 6 కొత్త సంక్షేమ పథకాలు ప్రకటించారు. పాత సంక్షేమ పథకాలకు నిధులు పెంచుతున్నట్లు చూపించారు. కానీ ప్రభుత్వం గతేడాది బడ్జెట్‌లో సంక్షేమ కార్యక్రమాలకు చూపించిన నిధులను ఖర్చ చేయకుండా కోత విధంచడం చూస్తే ఇది ప్రజలను మోసగించే బడ్జెట్ అని తేలుతుంది. 2018-19 బడ్జెట్‌లో బిసి వెల్ఫేర్ కోసం రూ.6,213.17 కోట్లు కేటాయించగా సవరించిన బడ్జెట్‌లో రూ.5,356.70 కోట్లకు కుదించారు. నిదుద్యోగ భృతిని నెలకు రూ.1000 నుండి రూ.2000లకు పెంచినా బడ్జెట్‌లో మాత్రం గతేడాది రూ.1000కోట్లు కేటాయిస్తే దాన్ని ఈ ఏడాది రూ.1200 కోట్లు మాత్రమే పెంచారు. పెంచిన 20శాతం కేటాయింపులతో 100% భృతి ఎలా పెంచుతారో వారికే అర్ధంకావాలి. పసుపు - కుంకమ క్రింద 93లక్షల మంది మహిళలకు రూ.10వేలు చొప్పున ఇవ్వడానికి సుమారు రూ.9,300 కోట్లు అవసరం కాగా కేవలం రూ.4,000 కోట్లు మాత్రమే కేటాయించడమంటే మహిళలకిచ్చిన చెక్కులు సగం చెల్లవని అర్థమౌతుంది. రాష్ట్రంలో సగానికిపైగా జిల్లాలు తీవ్రమైన కరువును ఎదుర్కొంటుంటే ఆ సమస్యను పరిష్కరించడానికి ఈ బడ్జెట్‌లో ఎటువంటి పరిష్కారం చూపించలేదు. ఆత్మహత్యలకు పాల్పడు తున్న రైతాంగాన్ని ఆదుకోవాలంటే వారి పంటలకు గిట్టుబాటు ధరలు, రుణభారం నుండి విముక్తికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు లేవు. అలాగే చాలీచాలని వేతనాలతో కూనరిల్లిపోతున్న అసంఘటిత రంగ కార్మికుల కోసం బడ్జెట్ ఎటువంటి కేటాయింపులు లేవు. ఆర్టీసి కాపాడడానికి గానీ, ఉద్యోగుల మధ్యంతర భృతికి కూడా ఇందులో కేటాయింపులు చేయలేదు. అంటే ఉద్యోగులకు మొండిచెయ్యి చూపించినట్లే.

మొత్తం ప్రభుత్వ బడ్జెట్ లోతుగా పరిశీలించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసగించి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తోంది. ఎన్నికల కోసం రూపొందించి ఈ అంకెల గారడీ బడ్జెట్‌ను ప్రజలు విశ్వసించరని రాష్ట్ర సిపిఐ(ఎం) సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బాల్య వివాహ ఏర్పాట్లను అడ్డుకున్న సిఆర్‌పిఎఫ్, చైల్డ్‌లైన్ సిబ్బంది



విశాఖపట్నం: పపిప్రాయం నిండని 16 ఏళ్ళ మైనర్ బాలికకు చిన్నవాల్తేరు, రెల్లివీధిలోని మరిడమ్మ ఆలయంలో బుధవారం వివాహం జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. ఈ వివాహ విషయం చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం దృష్టికి, జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్‌లతోపాటు 1098 చైల్డ్‌లైన్‌ల దృష్టికి అపరిచిత వ్యక్తులు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శీతారం, 1098 చైల్డ్‌లైన్ జిల్లా కో ఆర్డినేటర్ డేవిడ్‌రాజులు మూడో పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్ అప్పలనాయుడు దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన తన సిబ్బంది పంపి వధువు, వరుడి తల్లిదండ్రులైన సోమాదుల మల్లేశ్వరరావు, సోమాదుల శైలజ, సింగంపల్లి వెంకటరావు, కనకమహాలక్ష్మీలను పోలీసు స్టేషన్‌కు పిలిపించి అమ్మాయికి 16 ఏళ్ళు, అబ్బాయికి 23 ఏళ్ళు అని నిర్ధారణ చేసుకొని ఈ వివాహం ఆపుచేయకపోతే చట్టప్రకారం కేసులు నమోదుచేస్తామని వివరించారు. అనంతరం ఇరువరి తల్లిదండ్రులనుండి వధువుకి 18 ఏళ్ళు నిండిన తరువాత వివాహం చేస్తామని, ఈ వివాహాన్ని నిలుపుదల చేస్తూ అంగీకార పత్రాన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ద్వారా స్త్రీ, శిశుసంక్షేమ శాఖాధికారులు, చైల్డ్‌లైన్ జిల్లా కో ఆర్డినేటర్ డేవిడ్ రాజులకు అందచేశారు.

అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు మాట్లాడుతూ బాల్యవివాహాలు నేరమన్నారు. సిఆర్‌పిఎఫ్ అధ్యక్షుడు గొండు శీతారం మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధించేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, చైల్డ్‌లైన్ సిబ్బందితో మమేకమై తమ వంతు సహకారం అందిస్తామన్నారు. డేవిడ్‌రాజు మాట్లాడుతూ బాల్య వివాహాల విషయం తమ దృష్టికి వస్తే త్వరితగతిన స్పందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అర్బన్-2, సూపర్‌వైజర్ ఆర్. రాజ్యలక్ష్మీ, సిఆర్‌పిఎఫ్ సభ్యులు, చైల్డ్‌లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంశీకృష్ణ పుట్టిన రోజు వేడుకలు

## స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలు, పలు సేవా కార్యక్రమాలు







విశాఖపట్నం : తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా శివాజీ పాలెం నివాసం వద్ద జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుటకు నివాసం వద్దకు చేరుకుని ప్రియతమ నేతకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు జిల్లా మరియు సిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తండోపతండాలుగా విచ్చేసిన జనంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం తలపించింది. వివిధ మతాలకు చెందిన పెద్దలు ఆశీర్వాదాలు అందజేశారు. గత వారం రోజులుగా నియోజకవర్గంలో ప్రతీ వార్డులోనూ సేవా కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా భారీగా హాజరైన జనంలో శ్రీనివాస్ వంశీకృష్ణ ఉబ్బితబ్బిబయ్యారు. కార్యక్ర మంలో ఆంధ్రా యూనివర్శిటీ మాజీ రెక్టార్ ప్రసాద రెడ్డి, విశాఖ పార్లమెంటరీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు గుడివాడ అమర్, అనకాపల్లి పార్లమెంటరీ సమన్వయకర్త వరుదు కళ్యాణి, నగర సమన్వయకర్తలు కెకె రాజు, డాక్టర్ పి.వి. రమణమూర్తి, అదీప్ రాజ్, సంఘ సేవకుడు బోకం శ్రీనివాస్, చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి చొక్కాకుల రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా గురువులు, రాష్ట్ర కార్యదర్శులు రొంగలి జగన్నాథం, జాన్ వెస్లే, రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు ఫరూకి, బర్కత్ ఆలీ, విశాఖపట్నం పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు పీలా వెంకట లక్ష్మి, నగర అధ్యక్షురాలు గరికిన గౌరి, నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, 39వ వార్డు వైకాపా నాయకుడు బగాది విజయకుమార్, 38వ వార్డు సూరిశెట్టి లక్ష్మణ్, 34వ వార్డు దొగ్గా అచ్చెన్నాయుడు, 41వ వార్డు అధ్యక్షుడు చల్లా ఈశ్వరరావు, ఆంధ్రా యూనివర్శిటీ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జి డా. మోహన్ రావు, రవి, డా. ఎస్. అప్పల నాయుడు, శ్రీనివాస్, విశాఖ పార్లమెంటరీ విద్యార్థి విభాగం ప్రెసిడెంట్ కాంతారావు, విజయచంద్ర, మొల్లి అప్పారావు, నడింపల్లి కృష్ణం రాజు, దల్లి రామకృష్ణా రెడ్డి, రవిరెడ్డి, బాయిన సునీల్, నల్ల కృప, సూరాడ దాసు, ధూళి రఘు, వాసు, గొలగాని శ్రీనివాసు, 15వ వార్డు అధ్యక్షుడు సర్వేశ్వరరావు, వివిధ గ్రామ సంఘాల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.









## గ్రాఫిక్స్‌ను మైమరిపించిన 'ఏపి బడ్జెట్'

### ఆంధ్రా కెసిఆర్ ఫౌండేషన్ కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు



అన్నవరం: తూ.గో.జిల్లా మాయాబజార్ బాహుబలి గ్రాఫిక్స్‌ను మైమరిపించేరీతిలో ఏ పి బడ్జెట్ ప్రవేశపెట్టారని ఆంధ్రా కె సి ఆర్ ఫౌండేషన్ కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. పూర్వం విఠలాచార్య దర్శకత్వ జానపద సినిమాల్లోనూ నేడు రాజమౌళి బాహుబలి వంటిగ్రాఫిక్ సినిమాల్లో మాత్రమే అద్భుత వింతలు చూడగలిగామని వాటిని మించినరీతిలో అద్భుతజాదూగర్‌గా యనమలతో చంద్రబాబు ఇసుక తక్కెడ పేడతక్కెడగా కలలబడ్జెట్ తో మురిపించే ప్రయత్నం చేసారన్నారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుబంధు ఆదర్శంగా అన్నదాత సుఖీభవ పథకం చేపట్టడం హర్షణీయమన్నా రు. అయితే ఇందుకు కేవలం 5వేలకోట్లు మాత్రమే కేటాయించడం ఎన్నికల లబ్దిగా గోవు ముందు కాసింత గ్రాసం వేసి పాలుపిండుకునే చోధ్యంగా వుందన్నారు. బడ్జెట్‌లో తగిన నిధులకు సాధన లేకుండా అప్పులతో అతుకులబొంతలాగా సంక్షేమ పథకాలు ఊదర కొట్టడంవలన నట్టింట్లో కోడిని వేలాడతీసి వట్టి అన్నంతో ఊరించే ఎన్నికలతంతు ప్రహసనంగా తేటతెల్లమవుతోందన్నారు. ప్రతివ్యక్తి తలమీద లక్షాపాతిక వేల అప్పుతో ఆంధ్రా ఆర్థికమాంధ్యంలో వున్న విషయాన్ని దాచిపెట్టడం ఆంధ్రా బడ్జెట్‌లో దాగున్న క్లైమాక్స్ విషయమని రమణరాజు పేర్కొన్నారు.

## సమ న్యాయం కోసమే నూతన ప్రత్యామ్నాయ రాజకీయ ఆవిర్బావం

### - భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ ...




నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న సి.పి.ఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి

చోడవరం : బడుగు, బలహీన వర్గాలు, కార్మికులందరకు సమన్యాయం అందించేందుకై జనసేనతో కలిపి, ఉభయ కమ్యూనిష్టు పార్టీల ఆధ్వర్యంలో నూతన ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ ఆవిర్భవించిందని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ అన్నారు. సి.పి.ఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆద్వర్యంలో స్దానిక హోర్డింజి రెష్టు హౌస్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశానికి బాలేపల్లి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విభజనకు ముందు, తరువాత కూడా ప్రజలందర్ని మోసగించి పబ్బం గడుపుకుంటున్న బూర్జువా రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. విభజన హామీలు నెరవేర్చని కేంద్ర ప్రబుత్వం, ప్రత్యేక హెూదాపై ఎటూ తేల్చుకోలేని అధికార తెలుగు దేశం పార్టీ కాకమ్మ కబుర్లు ప్రజలు నమ్మరని తెలియజేసారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న బూర్జువాలకు ఓటు అనే ఆయుధంతో ప్రజలు గట్టి సమాధానం చెప్పాల్సిందిగా కోరారు. ప్రజాపోరాటాలతో నిత్యం కార్మిక, కర్షకుల మధ్యన ఉండే ఉభయ కమ్యూనిష్టు పార్టీలకు ప్రజలందరి కష్టాలు తెలుసునన్నారు. రాష్ట్రాభివృద్దికి, రైతాంగానికి, విద్యార్దులు, నిరుద్యోగులందరకు న్యాయం చేసేందుకై జనసేనతో కలసి ప్రత్యామ్నాయ పార్టీ ఏర్పడిందని తెలిపారు. మరోసారి బూర్జువా నేతల మాటలు నమ్మకుండా ఉభయ కమ్యూనిష్టులతో ఏర్పాటైన ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీను ప్రజలు గెలిపించాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో గంగల జోగిరాజు, కె.చిన్నతల్లి, నేమాల హరి, జి.లక్ష్మణ దొర, నేమాల నర్సింగరావు, బుచ్చయ్యపేట, రోలుగుంట, రావికమతం, చోడవరం మండలాల నుండి అనుబంధ ప్రజా సంఘాలు, జనసేన కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవతా దృక్పదంతో సేవలందించండి - ఆర్డివో

పెద్దాపురం: పెద్దాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం ఉదయం ఆసుపత్రి సూపరింటెండ్ ఛాంబర్‌లో అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డు బంగారుబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రి కమిటీ వైస్‌చైర్మన్ మరియు ఆర్డీవో ఎన్ఎస్‌విబి వసంతరాయుడు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. రవికాంత్ కమిటీ సభ్యులతో కలిసి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి ద్వారా రోగులకు మానవతా దృక్పదంతో వైద్యాధికారులు, నర్సులు, సిబ్బంది సేవలందించాలని కోరారు. ప్రభుత్వం త్వరలో డాక్టర్ల కొరత ఉన్న ఆసుపత్రులకు డాక్టర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో బ్లడ్‌బ్యాంక్ మంజూరైందని, అంబులెన్స్ ఏర్పాటుపై కూడా చర్చించారు. ఆసుపత్రి బయట పబ్లిక్ మరుగుదొడ్లు ఏర్పాటుపై కూడా చర్చించారు. ఆసుపత్రి ఎదుట స్పీడుబేకర్సు ఏర్పాటు కు ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకురావాలని నిర్ణయించారు. అనంతరం ఆర్డీఓ, సభ్యులు, చైర్మన్‌తో కలిసి ఆసుపత్రి పరిసరాలను, పరిశుభ్రతలను పరిశీలించారు. రోగులను కలిసి ఆర్డీవో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## బీజేపీ, టీడీపీలు టాంపరింగ్ చేసి గెలిచాయి

### - పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు

### - వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ



హైదరాబాద్ : ఈవీఎంల ద్వారా గెలిచిన చంద్రబాబు ఇప్పుడు వాటిని విమర్శించడం తగదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం హైదరాబాదలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ టాంపరింగ్ చేసి గెలిచాయి కాబట్టే ఇప్పుడు ఆ పార్టీ నేతలు భయపడుతున్నారని దుయ్యబట్టారు. పోలీసు వ్యవస్థను బాబు భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆయన సామాజిక వర్గ పోలీసులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. నిబద్ధత గల పోలీసులకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఏనాడు పోలీసులను టార్గెట్ చేయలేదని పేర్కొన్నారు.

ఏలూరులో బీసీ డిక్లరేషన్...

బుధవారం చిత్తూరు జిల్లాలో వైఎస్ జగన్ సమర శంఖారావం సదస్సు ప్రారంభిస్తారని బొత్స తెలిపారు. వైఎస్ జగన్ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో భాగంగా పార్టీ బూత్ కమిటీ నాయకులతో ఆయన భేటీ అవుతారని బొత్స పేర్కొన్నారు. ఈ సదస్సులో ఓటర్ల తొలగింపు, డబ్బు, మద్యం పంపిణీ వంటి టీడీపీ అకృత్యాలు ఎండగడతామని తెలిపారు.

సమర శంఖారావానికి జిల్లాకు 40 వేల మంది హాజరవుతారన్నారు. బీసీ సంక్షేమానికై ఏలూరులో వైఎస్ జగన్ బీసీ డిక్లరేషన్ విడుదల చేయనున్నారని పేర్కొన్నారు.

## శేమునాపల్లిలో " నిన్ను నమ్మం బాబూ "

### - మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



శేమునాపల్లిలో " నిన్ను నమ్మం బాబూ " కార్యక్రమంలో మాట్లాడుతున్న ధర్మశ్రీ

చోడవరం : మండలంలోని శేమునాపల్లి గ్రామంలో వైసీపి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన " నిన్ను నమ్మం బాబూ " కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ అధికార తెలుగుదేశం పార్టీ ఒడ్డు దాటాక తెప్ప తగులబెట్టే రకమని ఎద్దేవా చేసారు. మాఫీ మంత్రంతో ప్రజలను కనికట్టు చేసి, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన టిడిపి ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఏమి మేలు చేసిందని ప్రశ్నించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఇళ్లు, ఇళ్ల స్దలాలు లేవన్నారు. ఆన్‌లైన్ పేరుతో అన్నదాతల కడుపు కొట్టి, భూములను అన్యాయంగా లాక్కొంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికార ధన, భూ దాహానికి అధికారులు ఏజంట్లులా వ్యవహరిస్తున్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో సామాన్య మానవుడికి ఎక్కడా న్యాయం జరిగిన దాఖలాలు లేవు అని తెలియజేసారు.

వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ సి.ఎం. చంద్రబాబు మాటలకు మరోసారి ప్రజ లు మోసపోకూడదని తెలపారు. రానున్నది రాజన్న రాజ్యమని, వైసీపిను గెలిపించి బాబుకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడువాక సత్యారావు, నర్సింగరావు, ఓరుగంటి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు కరుణించినా పూజారి వరం ఇవ్వలేదని అన్నట్లుగా తయారైంది యలమంచిలి రెవెన్యూ శాఖ పరిస్థితి



యలమంచిలి : దేవుడు కరుణించినా పూజారి వరం ఇవ్వలేదని అన్నట్లుగా తయారైంది యలమంచిలి రెవెన్యూ శాఖ పరిస్థితి. యలమంచిలి రెవెన్యూ కార్యాలయంలో పలువురు వారికి అవసరమైన ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఇవే తాసిల్దార్ కార్యాలయంచేరి కుప్పలుగా పేరుకుపోతున్నాయి. ఉన్నతాధికారి సంతకాలు చేసేందుకు సిద్దంగా ఉన్నప్పటికి ఆ శాఖలో పలువురు సిబ్బంది జాప్యం కారణంగా దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గ్రీన్ సిటీ నిరుద్యోగులు, విద్యార్థులు గడువులోగా తమకు అవసరమైన ధ్రువపత్రాలను పొందలేక నిరాశకు గురవుతున్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్, విఆర్వోలు ధ్రువపత్రాలపై సంతకాలు చేసేందుకు తీవ్ర జాప్యం చేస్తున్నా రని దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా రెవెన్యూ సిబ్బంది తీరు మార్చుకోవాలని కోరుతున్నారు. సమయంలోగా పత్రాలు జారీ దకఖాస్తుదారులకు ఎటువంటి ఉపయోగం లేదని దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్నారు.

# డీసీఆర్ సేవలు భేష్

## అన్నదాన వాహనాన్ని ఆవిష్కరించిన స్పెషల్ బ్రాంచి ఏసీపీ. కింజరాపు ప్రభాకర్



భీమునిపట్నం : వుయ్ కేర్ యు వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో డి.సి.ఆర్. సేవారథం ఉచిత అన్నదాన వాహనాన్ని స్పెషల్ బ్రాంచి ఏసీపీ కింజరాపు ప్రభాకర్ ఆవిష్కరించారు, మంగళవారం చిట్టివలస' జ్యూట్ మిల్ కళ్యాణ మండపంలో జరిగి ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు, ఈ సందర్భంగా కింజరాపు ప్రభాకర్ మాట్లాడుతూ నగరంలో అభాగ్యులకు ప్రభుత్వ నివాసగృహాలు ఉన్నాయని వి కేర్ యూ సేవలు ఆ గృహాల వేధికగా అందిస్తే బావుంటుందని సూచించారు, వాహనం డొనేట్ చేసిన దుర్గా శేఖర్ ను ఘన సన్మానం చేసి అభినందించారు. భీమిలీ మాజీ మున్సిపల్ చైర్మన్ దాదిరెడ్డి శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ఒక సొసైటీ ఏర్పాటు చేసి అందరిని సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం గొప్ప విషయమని అన్నారు.

డి.సి.ఆర్ అధినేత దుర్గా శేఖర్ మాట్లాడుతూ వి కేర్ యూ సేవలు నచ్చి వారి అవసరాన్ని గుర్తించి వాహనం అందించానని సత్యసాయి స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నానని ఆయన అన్నారు .

ఈ కార్యక్రమంలో దుర్గా మూర్తి , కొప్పల రమేష్ , గంటా నూకరాజు ,కోసూరి రాంబాబు , త్రినాధ్, ముత్యాలరావు , జి. ఆర్. ఉమ, హవేన్ హోమ్ అనాధ శరణాలయం పిల్లలు వీరితో పాటు ఐదు ఆశ్రమాల పిల్లలు ,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు మరియు వుయ్ కేర్ యు ఫౌండర్ ఎన్.ఏ. రెడ్డి , వెంపాడ శ్రీనివాస రెడ్డి ,మరియు కుటుంబ సభ్యులు, బసవ క్రిష్ణమూర్తి ,అత్తాడ అవినాష్, శివ, స్థానికులు , తదితరులు పాల్గొన్నారు

# నీటి వినియోగ నిర్వహణకు రూ.90 కోట్లతో స్కాడా ప్రాజక్టు

**ప్రాజక్టు అమలుకు ఆమోదాన్ని తెలిపిన మహా విశాఖ స్మార్టు సిటీ .. ఆటోమేటిక్ ఆన్ లైన్ కంట్రోలింగ్ ద్వారా అన్ని ప్రాంతాలకు సమాన నీటి పంపిణీ**

**నీటి సరఫరాలో నష్టాల నివారణతో పాటు ఏడాదికి రూ.10 కోట్ల మేర పొదుపు**



విశాఖపట్నం : జి.వి.ఎం.సి. పరిధిలో త్రాగునీటి సరఫరాను ఆటోమేటిక్ ఆన్ లైన్ కంట్రోలింగ్ ద్వారా నిర్వహించే స్కాడా (సూపర్ వైజరీ కంట్రోల్ అండ్ డాటా ఎక్విజిషన్ సిస్టం) ప్రాజక్టు అమలుకు జిల్లా కలెక్టర్ మరియు మహా విశాఖ స్మార్టు సిటీ కార్పొరేషన్ బోర్డు చైర్మన్ కె.భాస్కర్ అధ్యక్షతన మంగళవారం కలక్టరేట్లో జరిగిన సమావేశంలో సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు.

జి.వి.ఎం.సి. కమిషనర్ ఎం.హరినారాయణన్ మరియు ఎస్.ఇ. వినయ్ కుమార్ స్కాడా ప్రాజక్టుకు సంబందించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బోర్డు సభ్యులకు వివరించారు.

జిల్లా కలెక్టర్ మరియు బోర్డు చైర్మన్ కె.భాస్కర్, పోలీస్ కమిషనర్ మ హేష్ చంద్ర బడ్డా, వి.ఎం.ఆర్.డి.ఏ. కమిషనర్ పి.బసంత్ కుమార్ తదితరులు ఈ ప్రాజక్టు అమలు వల్ల కలిగే నగర ప్రజలకు కలిగే ప్రయోజనాలు, త్రాగునీటి సరఫరాలో ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలను ఏమేరకు అధికమించగలం, అన్ని ప్రాంతాలకు ఏమేరకు సమానంగా నాణ్యమైన త్రాగునీటిని సరఫరా చేయగం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టు అమలుకు అయ్యే అంచనా వ్యయం రూ.90 కోట్లలను ఏమైనా తగ్గించేందుకు ఉన్న అవకాశాలపై సమగ్రంచా చర్చించారు. అదే విధంగా ప్రాజెక్టు ఆపరేషన్ మరియు నిర్వహణలో ఏమేంకు ఖర్చులు తగ్గించవచ్చు అనే అంశాం పై చర్చించారు. ప్రస్తుతం త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించే విషయంలోనూ మరియు ఏడాది కాలంలో పొదువు అవుతున్నట్లు అంచనా వేసిన రూ.10 కోట్లను ఏమేర కైనా పెంచే అవకాశం పై కూడా ఈ బోర్డు సమావేశంలో చర్చించారు.

తుదకు ఈ ప్రాజక్టు వల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజక్టు అమలుకు పరిపాలనా ఆమోదాన్ని జారీచేసేందుకు అంగీకారం తెలిపారు.

బోర్డు డైరెక్టర్లు సకలారెడ్డి , దుర్గాప్రసాద్ , విద్యులతా, వినయకుమార్, డి.టి.సి. ఎస్.వెంకటేశ్వరరావు, ఎ.యు. ప్రొఫెసర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.





*విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని దర్శించి ఆశీర్వాదం పొందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత డీజీపీ దినేష్ రెడ్డి. అనంతరం సింహాచలం వరాహ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానానికి వెళ్లి కప్పస్తంభాన్ని ఆలింగం చేసుకుని సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు.*

## వెల్లింగ్టన్ వేదికగా నేడే
# భారత్, కివీస్ మధ్య తొలి టీ20

*రాయుడు చాలా బాగా బ్యాటింగ్ చేశాడు. జట్టు ఒత్తిడిలో పడిన దశలో అతను చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. నా అంచనా ప్రకారం.. రాయుడు తప్పకుండా ప్రపంచకప్కి ఎంపిక చేసిన టీమ్తో కలిసి ఇంగ్లాండ్కి వెళ్తాడు. -సౌరవ్ గంగూలీ*

ఇంగ్లాండ్ వేదికగా మే నెల ఆఖరి వారంలో ప్రారంభం కానున్న వన్డే ప్రపంచకప్లో అంబటి రాయుడు ఆడటం దాదాపు ఖాయమైందని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ జోస్యం చెప్పాడు.

న్యూజిలాండ్తో గత ఆదివారం ముగిసిన ఆఖరి వన్డేలో ఆరంభంలోనే భారత్ జట్టు 18/4తో నిలవగా.. అంబటి రాయుడు (90: 113 బంతుల్లో 8x4, 4x6) బాధ్యతాయుత ఇన్నింగ్స్తో జట్టుకి మెరుగైన స్కోరు అందించాడు.

ఆ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు 252 పరుగులకి ఆలౌటవగా.. ఛేదనలో న్యూజిలాండ్ 217కే కుప్పకూలిపోయింది.

మ్యాచ్లో గెలిపించే ఇన్నింగ్స్ ఆడిన రాయుడికి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. రాయుడి రాకతో మిడిలార్డర్లో నిలకడ పెరిగిందని చెప్పుకొచ్చిన గంగూలీ.. అతను ఇలానే పరుగులు సాధించాలని కాంక్షించాడు.

రాయుడు చాలా బాగా బ్యాటింగ్ చేశాడు. జట్టు ఒత్తిడిలో పడిన దశలో అతను చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. నా అంచనా ప్రకారం.. రాయుడు తప్పకుండా ప్రపంచకప్కి ఎంపిక చేసిన టీమ్తో కలిసి ఇంగ్లాండ్కి వెళ్తాడు. టీమిండియా ఇప్పుడు నిలకడగా ఆడుతోంది. ముఖ్యంగా.. ఓ 14-15 మంది క్రికెటర్లు జట్టులో బాగా స్థిరపడ్డారు. ప్రపంచకప్ వరకూ వారు గాయపడకుండా ఫిట్గా ఉంటే.. అందరూ ఆ మెగా టోర్నీలో ఆడే అవకాశం ఉంది అని గంగూలీ వెల్లడించాడు.

న్యూజిలాండ్తో ఐదు వన్డేల సిరీస్ని 4-1తో చేజిక్కించుకున్న భారత్.. వెల్లింగ్టన్ వేదికగా బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకి తొలి టీ20లో తలపడనుంది. టీ20 జట్టులో రాయుడికి చోటు దక్కలేదు..!






# జపాన్లో పని చేయడానికి ఉత్తరాంధ్ర యువత ఆసక్తి

**గీతం జాబ్ ఫెయిర్లో సత్తాచాటిన విద్యార్థులు .. ఇకపై తరచు విశాఖ నగరానికి వస్తామంటున్న జపాన్ కంపెనీలు**

**మెకానికల్, ఐటి, కంప్యూటర్ సైన్స్ కు ప్రాధాన్యత**



సాగర్నగర్ : ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్ కంపెనీలలో ఉద్యోగాలు చేయిడానికి ఉత్తరాంధ్రలోని యువతీ,యువకులు ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఆసక్తిని కనబరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవతో మొదటిసారిగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న జపాన్ జాబ్ ఫెయిర్లో విద్యార్థులు తోలి ప్రయత్నంలోనే జపాన్ కంపెనీల అభిమానాన్ని చురుగొన్నారు.సాంకేతిక అంశాల జోలికి వెళ్ళకుండా కేవలం హెచ్.ఆర్.రౌండు ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వాన్ని, జపాన్లో ఉద్యోగాలు చేయడానికి గల ఆసక్తిని, భావ వ్యక్తీకరణ సామర్ధ్యాన్ని జపాన్ నిపుణుల బృందం సుదీర్ఘంగా పరిశీలించింది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో పాటు ఉత్తరాంధ్రలోని పలు ఇంజనీరింగ్ కళాశాలల నుంచి ఎంపిక చేసుకున్న 300 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ ఇంటర్వ్యూలను నిర్వహించారు.

**జపాన్ వృద్ధుల సంఖ్య పెరగటంతో భారత్ యువత పై చూపు:**

భారతదేశ యువతరం ప్రపంచంలో ఏ దేశంలో అయినా నెగ్గుకురాగలరు, వారి ఆంగ్లభాషా పరిజ్ఞానం, నైపుణ్యం సంస్థల ప్రగతికి అవసరం ఈ కారణాంగానే జపాన్లో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా భారతదేశ యువతరంపై దృష్టి సారించామని జాబ్ఫెయిర్ సంధానకర్తగా వ్యవహరిస్తున్న న్యూఎరా సంస్థ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోజి మురాటా వెల్లడించారు. మంగళవారం జపాన్ జాబ్ ఫెయిర్లో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు భారత్లో ఐఐటిలపైనే దృష్టి సారించిన జపాన్ కంపెనీలు గీతం వంటి విశ్వవిద్యాలయాలలో, ద్వితీయ శ్రేణి పట్టణాలలో కూడా సమర్ధులైన ఇంజనీరింగ్ యువత ఉన్నట్లు గుర్తించాయని పేర్కొన్నారు. జపాన్ తయారు చేసే సాంకేతిక ఉత్పత్తులు కొన్ని మినహా మిగిలిన వాటి గూర్చి కుడా భారతీయ యువతకు తెలియక పోవడం గమనించి బ్రాండింగ్ కోసం భారత్లో ఇతర పట్టాణాలకు విస్తరించాలని నిర్ణయంచుకున్నట్లు ఆయన తెలిపారు.

**ఇంజనీరింగ్ విద్యార్థులే లక్ష్యం:**

జపాన్ కంపెనీలు భారీ వేతనంలో ఇంజనీరింగ్ విద్యార్థులను ప్రాంగణ నియమకాలలో ఎంపిక చేసుకోవడానికి ఆసక్తిగా ఉన్నాయని, ముఖ్యంగా ఐటి, కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన వారిపై దృష్టి సారించినట్లు ఇన్ఫోబ్రిడ్జ్ హెూల్డిగ్ గ్రూప్ లిమిటెడ్ మేనేజిగ్ డైరక్టర్ సహెూ శిగేటా తెలిపారు. ర్యాంకింగ్లో అగ్ర శ్రేణిలో గుర్తింపు పొందిన గీతం వంటి విద్యా సంస్థల నుంచి ఇకపై క్రమం తప్పక విద్యార్థులను ఎంపిక చేసుకోవడానికి జపాన్ కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు.జపాన్÷ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మద్య గల సంబందాలు జపాన్ జాబ్ఫెయిర్ నిర్వహించడానికి దారితీశాయన్నారు.

**జపాన్ గూర్చి అన్నీ తెలుసుకునే జాబ్ ఫెయిర్కు :**

జపాన్లో వాతావరణం, పని సంస్కృతి, వేతనాలను పూర్తిగా పరిశీలిచిన మీదటే గీతంలో జరిగిన జాబ్ఫెయిర్లో పాల్గొన్నట్లు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థులు తెలిపారు.

టెక్నాలజీలో ఏ దన్నా తెలుసుకోవాలంటే జపాన్ ఆదర్శం అని అందుకే అక్కడ ఉద్యోగం వస్తే చేయడానికి సిద్ధంగా ఉన్నామని జపాన్ జాబ్ఫెయిర్ లో పాల్గొన్న ఇంజనీరింగ్ విద్డార్ధులు రాకేష్, శశంక, సిద్దార్ధా తెలిపారు.

## కంచరపాలెంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీభరత్



సాగర్నగర్ : ఎమ్.పి.ఎమ్. ట్రస్టు మరియు ఎన్టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరంను మగళవారం 36వ వార్డు కంచరపాలెంలో ఉచిత వైద్య శిబిరాన్ని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు. ఈ వైద్య శిభిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. అనంతరం కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులుకు ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. కంచరపాలెంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో అధికశాతం కంటి సమస్యలు, వినికిడి, మోకాళ్ళు నొప్పి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 250 మందికి దంత పరీక్షలు, 220 మందికి కంటి వైద్య పరీక్షలు, 180 మందికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు ఉమమహేశ్వరావు, అత్తిలి శంకరావు తదితరులు పాల్గొన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com